వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 15, మే 2026 | 16 పేజీలు



# ఏసీబీకి చిక్కిన దుగ్గొండి ఆర్ఐ

2లో

విసిగి పోయి ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు...

కార్యాలయంలోనే చిక్కిన ఆర్ఐ... కలకలం రేపిన ఏసీబీ ఘటన...

దుగ్గొండి, మే 14, ప్రభాతవార్త : వారసత్వంగా వచ్చిన భూమిని మార్చే క్రమంలో అత్యాషకు పోయిన రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఏకంగా ఏసీబీ వలకు పట్టుబడిన సంఘటన దుగ్గొండి మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం నెలకొంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మదిర గ్రామానికి చెందిన లొల్లాటి నర్సయ్య గత ఏడాది క్రితం మరణించాడు. అతని పేర ఉన్న 27గుంటల వ్యవసాయ భూమి వారసత్వంగా అతని కుమారుడు లొల్లాటి రాజుకు రావాల్సి ఉంది. వారసత్వం ప్రకారం రాజు పేరా పట్టా చేయాల్సి ఉండగా ఇందుకు సంబంధించి సదరు వ్యక్తి కొద్ది రోజులుగా కార్యాలయం చుట్టు తిరగసాగాడు.







# రాముడితో రాజకీయం

2లో

ఆదర్శ ప్రాయుడు రాముడిపై మాటల తూటాలు

వరంగల్ తూర్పులో రాజకీయ నాయకుల వింత పోకడ

రాముడుని అడ్డం పెట్టుకుని రాజకీయ ప్రసంగాలు

మండిపడుతున్న హిందూ ధార్మిక సంఘాలు

వరంగల్ బ్యూరో మే 14 ప్రభాతవార్త : రసమస్త మానవాలికి ఆదర్శ ప్రాయుడుగా అవతరించిన శ్రీరామచంద్ర మూర్తికి రాజకీయ రంగు పులుముతున్నారు. తెలిసి మాట్లాడినా తెలియక మాట్లాడిన రాజకీయ ప్రసంగాల్లో రాముడిపై మాటల తూటాలు వదులుతున్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ తేడా లేకుండా రాముణ్ణి రోడ్డుపైకి తెస్తున్నారు. సంబంధం లేని ప్రసంఘాలతో రాముణ్ణి అడ్డం పెట్టుకుని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ఇటీవల రాముడిపై చేసిన మంత్రి సురేఖ మాటలు, మాజీ ఎమ్మెల్యే నరేందర్ రాముని ప్రతిమ రోడ్డుపై పెట్టి చేసిన ధర్నా హిందూ వాధుల్లో ఆగ్రహ జ్వాలలు రేకేత్తిస్తున్నాయి.



# అంతే పుష్కరాల పనులను సత్వరమే పూర్తి చేయాలి...

2లో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, మత్స్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక, రవాణా, ఆర్ అండ్ బి, దేవాదాయ, వైద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ ... 16లో



# అభివృద్ధి బాటలో కర్రెగుట్టలు

2లో

తడపాల కొండలను తాకిన రహదారి పనులు

అటవీ ప్రాంతంలో శరవేగంగా నిర్మాణం

గిరిజన ప్రాంతాలకు చేరువవుతున్న వైద్యం, విద్య, రవాణా సేవలు

ములుగు జిల్లా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు ప్రాంతంలో రహదారి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అత్యంత క్లిష్టమైన అటవీ ప్రాంతంలో చేపట్టిన ఈ పనులను సి ఆర్ పి ఎఫ్ దక్షిణ జోన్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవిదీప్ సింగ్ సాహి పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఆయన వెంట ఉన్నారు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

# ఏసీబీకి చిక్కిన దుగ్గొండి ఆర్ఐ

**విసిగి పోయి ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు...**

**కార్యాలయంలోనే చిక్కిన ఆర్ఐ...**

**కలకలం రేపిన ఏసీబీ ఘటన...**



**దుగ్గొండి, మే 14, ప్రభాతవార్త :** వారసత్వంగా వచ్చిన భూమిని మార్చే క్రమంలో అత్యాషకు పోయిన రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఏకంగా ఏసీబీ వలకు పట్టుబడిన సంఘటన దుగ్గొండి మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం నెలకొంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మదిర గ్రామానికి చెందిన లొల్లాటి నర్సయ్య గత ఏడాది క్రితం మరణిం చాడు. అతని పేర ఉన్న 27గుంటల వ్యవసాయ భూమి వారసత్వంగా అతని కుమారుడు లొల్లాటి రాజుకు రావాల్సి ఉంది. వారసత్వం ప్రకారం రాజు పేరా పట్టా చేయాల్సి ఉండగా ఇందుకు సంబంధించి సదరు వ్యక్తి కొద్ది రోజులుగా కార్యాలయం చుట్టు తిరగసాగాడు.

**విసిగి పోయి ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు...**

కాగా పేరు మార్పిడి పట్టా విషయంలో సదరు వ్యక్తి రాజు తహసీల్దార్ కార్యాలయం, సంబంధిత రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ చుట్టు తిరిగినా ఫలితం లేకుండా పోయింది. దీంతో విసిగి వేసారిన బాధితుడు ఎట్టకేలకు సంబంధిత ఏసీబీ అధికారులను ఆశ్రయించి తమ గోడు వెల్లబోసుకున్నారు.

**కార్యాలయంలోనే చిక్కిన ఆర్ఐ...**

కాగా సంబంధిత ఏసీబీ డీఎస్పి సాంబయ్యతో పాటు సిబ్బంది పక్కా ప్రణాళికతో కార్యాలయానికి చేరుకున్నారు. బాధిత రైతు రాజు భూమి మర్పిడి విషయంలో ఆర్ఐ రాంబాబు చేసిన డిమాండ్ మేరకు రూ.10వేలు అందించాడు. దీంతో లంచం తీసుకుంటున్న ఆర్ఐని కార్యాలయంలోనే ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. అలాగే అందుకు సంబంధించిన పత్రాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీబీ మాట్లాడుతూ ఎవరైనా అధికారులు లంచం తీసుకోవడం చట్టరిత్య నేరమన్నారు. బాధితులు 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని 9154388912 నెంబర్‌కు కాని సమాచారం ఇవ్వాలన్నారు.

**కలకలం రేపిన ఏసీబీ ఘటన...**

కాగా ఏసీబీ అధికారులకు ఆర్ఐ దొరికి పోవడంతో ఈ ఘటన స్థానికంగా కలకలాన్ని రేపింది. ఓ వైపు లంచాలు తీసుకోవడం కాని, ఇవ్వడం కాని నేరమని చెబుతున్నప్పటికి రెవిన్యూ యంత్రాంగం శరామాములుగానే అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు వెల్లివస్తున్నాయి. ఈ క్రమంలో ఆర్ఐ దొరకడంతో స్థానిక రెవిన్యూ సిబ్బందితో పాటు మండల కేంద్రంలోని ఇతర కార్యాలయం సిబ్బంది సైతం విస్కుపోయారు. కాగా మరో రెండు నెలల వ్యవధిలోనే పదవి విరమణ చేసే క్రమంలో ఇలాంటి దుర్భుద్ది ఎందుకు వచ్చిందని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# అంతే పుష్కరాల పనులను సత్వరమే పూర్తి చేయాలి...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు చేపట్టిన పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, మత్స్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక, రవాణా, ఆర్ అండ్ బి, దేవాదాయ, వైద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాల దృష్ట్యా పారిశుధ్యంపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో అధిక సంఖ్యలో కూలీలను వినియోగించి పెండింగ్ ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమైన పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మ్యూజియం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రోటోకాల్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా దేవాదాయశాఖ



అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేవాలయాన్ని, సరస్వతి మాత విగ్రహాన్ని ఆకర్షణీయంగా అలంకరించాలని ఆదేశించారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు తగిన క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, ఘాట్ల వద్ద అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, భద్రతా చర్యలలో భాగంగా వాకీటాకీలను వినియోగించాలని పేర్కొన్నారు. అంత్య పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఆహ్వాన పత్రాలు, మెమెంటోలు దేవాదాయశాఖ ద్వారా సమకూర్చాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంతకుమారి, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యుత్, అగ్నిమాపక, రవాణా, ఆర్ అండ్ బి, మత్స్య, దేవాదాయ, వైద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాముడితో రాజకీయం

**ఆదర్శ ప్రాయుడు రాముడిపై మాటల తూటాలు**

**వరంగల్ తూర్పులో రాజకీయ నాయకుల వింత పోకడ**

**రాముడుని అడ్డం పెట్టుకుని రాజకీయ ప్రసంగాలు**

**మండిపడుతున్న హిందూ ధార్మిక సంఘాలు**

**వరంగల్ బ్యూరో మే 14 ప్రభాతవార్త :** రసమస్త మానవాలికి ఆదర్శ ప్రాయుడుగా అవతరించిన శ్రీరామచంద్ర మూర్తికి రాజకీయ రంగు పులుముతున్నారు. తెలిసి మాట్లాడినా తెలియక మాట్లాడిన రాజకీయ ప్రసంగాల్లో రాముడిపై మాటల తూటాలు వదులుతున్నారు. అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ తేడా లేకుండా రాముణ్ణి రోడ్డుపైకి తెస్తున్నారు. సంబంధం లేని ప్రసంఘాలతో రాముణ్ణి అడ్డం పెట్టుకుని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ఇటీవల రాముడిపై చేసిన మంత్రి సురేఖ మాటలు, మాజీ ఎమ్మెల్యే నరేందర్ రాముని ప్రతిమ రోడ్డుపై పెట్టి చేసిన ధర్నా హిందూ వాధుల్లో ఆగ్రహ జ్వాలలు రేకేత్తిస్తున్నాయి. రాముడి చుట్టు రాజకున్న రాజకీయం తూర్పు నియోజకవర్గంలో చర్చి నీ అంశంగయాంశంగా మారింది. జై శ్రీరాం అంటే పైసలు వస్తాయా.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి కొండ సురేఖ జైశ్రీరామ్ అంటే పైసలు వస్తాయని మాట్లాడిన మాటలు రాష్ట్రస్థాయిలో సామాజిక మాధ్యల్లో దుమారం లేపాయి. నిత్యం వివాదాల వ్యాఖ్యలు చేసిన కొండ సురేఖ తాజాగా రాముడు పై చేసి వివాదాలు కొనితెచ్చుకుంటుందని పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కావాలని హిందూ మత దేవుళ్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని రాజకీయ విశ్లేషకులు మేధావులు సూచిస్తున్నారు. కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలపై హిందూ ధార్మిక సనాతన సంఘాలు తీవ్రంగా ఖండించడంతో చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకున్నా ప్రజల్లో ఆగ్రహం తగ్గలేదు. రాముని ప్రతిమతో ధర్నా.. తాజాగా వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మరో అడుగు ముందుకేసి ఏకంగా శ్రీరామచంద్రుని ప్రతిమతోనే వరంగల్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. రాజకీయ పార్టీ ధర్నాలు హిందూ దేవుళ్ళ ప్రతిమలు ఎందుకని హిందూ సంఘాల నుండి ప్రజల నుండి పలు విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయం చేసుకోవాలి గాని రాముడిని అడ్డం పెట్టుకోవడం ఎందుకని అలాగే ఇతర మతస్థుల దేవుళ్ళకు ఎందుకు మాట్లాడత లేరని ప్రశ్నిస్తున్నారు. రాముడిని కాకుండా హిందూ దేవుళ్ళ పై రాజకీయం చేస్తే ఊరుకునేది లేదని హిందూ సంఘాలు సనాతన ధర్మం సంఘాలు హెచ్చరిస్తున్నారు. రాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేసిన నేతలు వెంటనే హిందూ ప్రజలకు క్షమాపణ చేపాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. హిందూ సంఘాల హెచ్చరిక.. హిందూ దేవుళ్ళ పై అసందర్భంగా వాక్యలు చేయడం కారు కాంగ్రెస్ పార్టీలకు అలవాటైందని హెచ్చరిస్తున్నారు. రాజకీయం చేసుకోవాలి తప్ప రాముడిపై వివాద వ్యాఖ్యలు ఎందుకని సూచిస్తున్నారు. ఇతర మతస్థుల దేవులపై మాట్లాడని నేతలు హిందూ దేవుళ్లపై మాట్లాడడం మూర్ఖత్వంగా వర్ణిస్తున్నారు. వ్యాఖ్యలు చేయడం తదుపరి క్షమాపణ చెప్పడం ఫ్యాషన్ అయిపోయిందని ఇలాంటి వాక్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ వరంగల్ తూర్పు నియోజకవర్గం నిత్యం రాజకీయంగా వివాదాల్లో చిక్కుకోవడం కొత్తేమి కాదని రాజకీయ విశ్లేషకులు ప్రజాసంఘాలు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







# అభివృద్ధి బాటలో కర్రెగుట్టలు

**తడపాల కొండలను తాకిన రహదారి పనులు.**

**అటవీ ప్రాంతంలో శరవేగంగా నిర్మాణం**

**గిరిజన ప్రాంతాలకు చేరువవుతున్న వైద్యం, విద్య, రవాణా సేవలు**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త :** ములుగు జిల్లా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు ప్రాంతంలో రహదారి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. అత్యంత క్లిష్టమైన అటవీ ప్రాంతంలో చేపట్టిన ఈ పనులను సి ఆర్ పి ఎఫ్ దక్షిణ జోన్ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవిదీప్ సింగ్ సాహి పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఆయన వెంట ఉన్నారు. తడపాల కొండల వరకు రహదారి పనులు దాదాపు పూర్తికావడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. మోరుమూరు- పాముసూరు, పాముసూరు-జెల్లా, జెల్లా-డోలి, డోలి-తడపాల కొండల వరకు రహదారి నిర్మాణం పూర్తవడం అభివృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. దట్టమైన అటవీ ప్రాంతం, క్లిష్ట భౌగోళిక పరిస్థితుల్లోనూ వేగంగా పనులు పూర్తి చేసిన సిబ్బందిని అధికారులు అభినందించారు. ఈ రహదారులు అందు బాటులోకి రావడంతో స్థానిక గిరిజన ప్రజలకు రవాణా, వైద్య సేవలు, విద్యా అవకాశాలు మరియు అత్యవసర సేవలు మరింత సులభం కానున్నాయని తెలిపారు. అనంతరం అధికారులు పాముసూరు సీఆర్పీ ఎఫ్ క్యాంపును సందర్శించి భద్రతా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సరిహద్దు ప్రాంత భద్రత, మావోయిస్టు వ్యతిరేక చర్యలు, భద్రతా బలగాల సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రేంజ్ డీఐజీ అనిల్ మింజ్, 81 బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్, 39 బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండ్ పంచం లాల్, జాంగ్‌షేర్ పాల్గొన్నారు. స్థానిక పోలీస్ అధికారులైన వెంకటాపురం సీఐ ముత్యం రమేష్, ఎస్సై తిరుపతి రావు తదితరులు రహదారి పనుల పురోగతిని అధికారులకు వివరించారు.

# యువతే దేశభవిష్యత్తుకు మూలం

**యువత స్వయం ఉపాధికి తహసీల్దార్ రాఘవరెడ్డి ప్రోత్సాహం.. ఆర్ఆర్ టీస్టాల్ సందర్శన**



**డోర్నకల్, ప్రభాతవార్త :** యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తుకు మూలమని డోర్నకల్ తహశీల్దార్ రాఘవరెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లోని ఎన్‌టీఆర్ బైపాస్ రోడ్ వద్ద, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఆర్‌ఆర్‌టీ స్టాల్"ను డోర్నకల్ తహసీల్దార్ రాఘవరెడ్డి సందర్శించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. స్వయం ఉపాధిగా చిన్న టీ స్టాల్ నిర్వహిస్తున్న యువకుడు ఎస్. సందీప్ యాదవ్ ఆహ్వానం మేరకు తహసీల్దార్ వెంటనే అక్కడికి చేరుకుని టీ రుచి చూశారు. అనంతరం యువకుడిని అభినందిస్తూ విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువత తల్లిదండ్రులపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలి. చిన్న వ్యాపారం అయినా గౌరవప్రదమైన ఉపాధే. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన సమస్యలు లేదా ఉద్యోగ మార్గదర్శకత్వం కోసం ఎప్పుడైనా కార్యాలయానికి రావచ్చు" అని తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు. స్వయం ఉపాధితో ముందుకు వస్తున్న సందీప్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించిన తహసీల్దార్ రాఘవరెడ్డి నిరాడంబరత అక్కడున్న వారిని ఆకట్టుకుంది. సాధారణ దుస్తులతో టీ స్టాల్‌కు రావడం, టీ తాగిన అనంతరం టీ బిల్లు చెల్లించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధికార హోదాలో ఉన్నప్పటికీ ఎంతో సరళంగా వ్యవహరించడం పట్ల స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# కొనసాగుతున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**నల్లబెల్లి,మే 14, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం కొనసాగుతుంది. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో పాటు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి బన్న రజిత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ పరిశోధన స్థానం



వరంగల్ శాస్త్రవేత్త డాక్టర్ వైవి ప్రశాంత్ పాల్గొని రైతులకు వ్యవసాయ సాగుపై రసాయన ఎరువులు వాడకుండా పచ్చి రొట్టె విధానం పై అవగాహన కల్పించారు. అనంతరం పత్తి సాగులో గులాబీ పురుగు నివారణకు సంబంధించిన విషయాలను రైతులకు తెలియజేశారు. సూక్ష్మ జీవశాస్త్ర విభాగం శాస్త్రవేత్త కే.మానస మాట్లాడుతూ నేల ఆరోగ్య సంరక్షణకు భూమిలో సేంద్రీయ కార్బనం పెంచేందుకు పచ్చి రొట్టె ఎరువు వేసి భూమిలో కలియ దున్నాలన్నారు. జీవన ఎరువుల వాడకం విధానాన్ని, ఉపయోగాన్ని రైతులకు తెలియజేశారు. పంట మార్పిడితో ఇటు రైతులకు లాభాలతో పాటు భూసారం పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేటు పాఠశాలల వద్ద ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

**నల్లబెల్లి,మే 14, ప్రభాతవార్త**

ప్రవేటు పాఠశాలల వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో ప్రతి వ్యక్తి బాధ్యతగా తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని నల్లబెల్లి తాసిల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జయశంకర్ బడిబాట కార్యక్రమం నల్లబెల్లి మండల కేంద్రంలోని మండల విద్యాధికారి అనురాధ అధ్యక్షతన తాసిల్దార్ ప్రారంభించారు ముందుగా బడిబాట పాఠశాల కరపత్ర ఆవిష్కరణ చేపట్టారు అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల్లో లేనివిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక వసతులతో పాటు



అనుభవం అంకితభావం అర్హత కలిగిన ఉపాధ్యాయుల బోధన జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు.

-రంగాపురంలో...

మండలంలోని రంగాపూర్ గ్రామంలో వినూత్న పద్ధతిలో బడిబాట కార్యక్రమం విద్యార్థుల ఎన్రోల్మెంట్ కై ప్రొఫెసర్ జయశంకర్ సార్ విద్యా వాహిని ప్రచార రథాన్ని స్థానిక సర్పంచ్ ఒరుగంటి మాధురి ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ఈ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన బడిబాట ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆమె కోరారు. ఇలా మండలంలోని ప్రాథమిక పాఠశాలలతో పాటు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలకు సంబంధించిన అడ్మిషన్ల కొరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే ఉన్నతమైన బోధన

**నర్సంపేట,మే 14,ప్రభాతవార్త**

విద్యార్థులకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే ఉన్నతమైన బోధన ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి కుర్ర సారయ్య అన్నారు. గురువారం ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు బడిబాట కార్యక్రమంలో విద్యార్థులచే స్కూల్ నుండి అంబేద్కర్ సెంటర్కి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కుర్ర సారయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన ప్రగతి వారోత్సవాలలో భాగంగా జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థిని




విద్యార్థులకు గొప్ప శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే ఉన్నతమైన బోధనతో పాటు ఉచిత పుస్తకాలు స్టేషనరీ, దుస్తులు అల్పాహారం మంచి రుచికర భోజన వసతులు కల్పిస్తున్న ప్రభుత్వాన్ని గొప్పగా మన లక్ష్యంగా వినియోగించుకుంటు గొప్ప విద్యతో ఉన్నత లక్ష్యాలు సాధించండి అంటూ బీద కుటుంబంలో కూలీ చేసి కుటుంబాన్ని గడుపుతున్న ప్రతి తల్లిదండ్రులు పిల్లలను చక్కగా తయారు చేసి పంపిస్తే మా పిల్లల వలె చదువుతో అల్పాహారం భోజనంతో చూసుకుంటున్నాము కాబట్టి ప్రతి తల్లిదండ్రులు మీ సమీపంలో ఉన్న ప్రతి విద్యార్థులను ప్రభుత్వ స్కూల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొడెం కాంతారావు, సంఘపు స్వరూప, బత్తిని రాజేష్, కందుల స్వామి పల్నాటి కృషణయ్య, పెనుక స్వాతి, బేతి కన్నయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**చెన్నారావుపేట, మే 14, ప్రభాతవార్త**

ధాన్యం అమ్మకాల్లో రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి అన్నారు. మండలంలోని అమీనాబాద్ సహకార సంఘం పరిధిలోని అమీనాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించారు. కేంద్రం నిర్వహణ ఎలా ఉందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. సకాలంలో ధాన్యాన్ని ఆరబోసి తాలు లేకుండా కేంద్రానికి తీసుకురావాలన్నారు. రైతులు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. కాస్త ఆలస్యం అయినప్పటికి పూర్తి స్థాయిలో కొనుగోళ్లు చేపడుతామన్నారు. ఇందుకు ట్రాన్స్‌పోర్టు అధికారులు సైతం లారీలను త్వరగా



పంపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు నాగోతు బాలస్వామి, ఏటుకూరి జయరాజు, పుట్టి భాస్కర్, సతీష్, రాజు, అనిల్, సల్మాన్, అర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి బాలుడు మృతి

**ఖానాపురం, మే 14, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో జారిపడి బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్ఐ రామ్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం పులిగిల్ల రాఘవ(11) కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల నిమిత్తం బయటికి వెళ్లగా మేకలు ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయ బావి



వద్దకు వెళుతుండగా వాటిని కొట్టబోయి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందాడు. అభం శుభం తెలియని బాలుడు మృతిచెందడంతో గ్రామస్తుల రోధనలు మిన్నంటాయి.

# నేరాలు-దారుణాలు



## రైతులు నేల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలి



**నర్సంపేట, మే 14, ప్రభాతవార్త**

రైతులు నేల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన అధికారి ఎం.విజయనిర్మల, జిల్లా వ్యవసాయ అధికారి టీ.కృష్ణకుమార్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని మహేశ్వరం గ్రామంలో రైతుల ముంగిట్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకం, యూరియా వాడకాన్ని తగ్గించి సేంనరదీయ వ్యవసాయంపై దృష్టి సారించాలని పలు సూచనలు చేశారు. పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, బి.శిరీష, ఇటికాలపల్లి సర్పంచ్ సుమలత, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎండి. అబ్జల్ పాషా, వ్యవసాయ కళాశాల విద్యార్థులు బి.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన నాయకులు



**నెక్కొండ, మే 14, ప్రభాతవార్త**

మండలంలోని వెంకట్‌నాయక్ తండ గ్రామ సర్పంచ్ ధరావత్ మాలునాయక్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని నర్సంపేట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దంపతులకు శాలువా తో సన్మానం చేసి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్ కర్ర చెన్నారెడ్డి చల్ల శ్రీపాల్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బొడ్డుపల్లి యాదగిరి భీమన్న తిరునాళ్ తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నెక్కొండ, మే 14, ప్రభాతవార్త**

మండలంలోని దీక్షకుంట గ్రామ మాజీ ఎంపీటీసీ లింగాల అజయ్ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, సీతారాంపురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, కారింగుల సురేష్ గౌడ్, బక్కి కుమారస్వామి, చార్ల మోహన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు పార్టీ అధ్యక్షులు సేలంద్ర ఓంకార్, మాజీ ఉప సర్పంచ్ ముదుసు కొమ్మాలు, తోట యాకయ్య, రవి సౌరపు శ్రీను, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




## మెగా రక్త దాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు బిఆర్ఎస్ నాయకుల పిలుపు**

మల్హర్ రావు, మే 14, ప్రభాతవార్త



మండలంలోని అన్సాన్ పల్లి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈనెల 16 వ తేదీ శనివారం రోజున రుద్రారం గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికై అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ మంథని మట్టి తల్లిగా పేరు తెచ్చుకొని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలచి నిరంతరం పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడుతూ నియోజకవర్గ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించి అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తమ సమస్యలు గా భావించే పుట్ట మధు జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గస్థాయిలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని అట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలస్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, పుట్ట మదన్న అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, నాయకులు కోట రవి గౌడ్, బానోతు రాజకుమార్ ( ఢిల్లీ రాజు), సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన

**అధిక సంఖ్యలో విద్యార్థులు చేరాలి**

**సర్పంచ్ బండి స్వామి పిలుపు**

మల్హర్ రావు, మే 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలలో బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బండి స్వామి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధనతో పాటు అత్యాధునిక సౌకర్యాలైన స్మార్ట్ క్లాస్, స్మార్ట్ లైబ్రరీ ,స్టెమ్ ల్యాబ్,ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్, విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, బాలబాలికలకు వేరువేరు టాయిలెట్ సదుపాయం వంటి సౌకర్యాలతో పాటు ప్రభుత్వం అందిస్తున్న అనేక రకాల ఉచిత పథకాలు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి మరియు టీచర్స్, ఎస్సీ కాలనీ టీచర్స్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తల్లి దండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

**భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్ర సత్యనారాయణరావు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





ప్రజలకు నాణ్యమైన మరియు తక్షణ వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యూబ్ దయాగ్నస్టిక్ డివైసెస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు త్వరితగతిన వైద్య పరీక్షలు నిర్వహణకు 50 హెల్త్ క్యూబ్ దయాగ్నస్టిక్ డివైసెస్ కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కిట్ల ద్వారా 16 రకాల వైద్య పరీక్షలు నిర్వహించవచ్చని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకుతక్షణ రోగ నిర్ధారణ పరీక్షలు చేసి సమయానికి చికిత్స అందించడానికి ఈ పరికరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీడీఎల్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సిఎస్ఆర్ నిధులతో ప్రధాన ఆసుపత్రిలో వెంటిలేటర్లు, ఎంఆర్ఐ, సిటీ స్కాన్, సాంకేతిక నిపుణులు ఏర్పాటు వంటి ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం 203 పోస్టులను మంజూరు చేయించగా, రూ.14 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పల్లె దవాఖానాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతాయని, అసంపూర్తి భవనాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. సిఎస్ఆర్, డిఎంఎఫ్టిఎస్డిఎఫ్ నిధులను వైద్య రంగ అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా వైద్యాధికారులు మరియు సిబ్బంది కృషి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి సబ్ సెంటర్లో వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కిట్ల ద్వారా 16 రకాల వైద్య పరీక్షలను అక్కడికక్కడే నిర్వహించవచ్చని అన్నారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి పరీక్షల కోసం నమూనాలను జిల్లా కేంద్రంలోని టి హబ్ కు పంపించాల్సి వచ్చేదని, ఇప్పుడు అక్కడే పరీక్షలు చేసి వెంటనే చికిత్స అందించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని కాపాడేందుకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు

**మహనీయుల ఉత్సవ కమిటీ**

**చైర్మన్ జనగామ కరుణాకర్ రావు**

కాటారం, మే 14, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలో ఛత్రపతి శంభోజీ జయంతి వేడుకలు మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కమిటీ సభ్యులు అందరు శంభోజీ చిత్రపటానికి పూల దండ, పూలు వేసి నివాళులర్పించారుసందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ.. ఛత్రపతి శంభోజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప వీరుడు ధైర్యసాహసాల ప్రతీక ఆయన మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి పెద్ద కుమారుడు శంభోజీ మహారాజ్ 1657 మే 14న జన్మించారు చిన్ననాటి నుంచే ఆయనకు యుద్ధ విద్య గుర్రపు స్వారీ ఖడ్గ విద్యలపై మంచి శిక్షణ లభించింది అలాగే సంస్కృతం మరాఠీ హిందీ వంటి భాషలలో కూడా మంచి పాండిత్యం సంపాదించారు శివాజీ మహారాజ్ మరణానంతరం 1681లో శంభోజీ మహారాజ్ మరాఠా సామ్రాజ్యపు రెండవ ఛత్రపతిగా పట్టాభిషేకం పొందారు ఆయన పాలనలో మరాఠా సామ్రాజ్యం శక్తివంతంగా ఎదిగింది ముఖ్యంగా మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధైర్యంగా ఎదురు నిలిచి ఎన్నో యుద్ధాలు చేశారు. శత్రువుల బెదిరింపులకు భయపడకుండా దేశం ధర్మం కోసం పోరాడారు శంభోజీ మహారాజ్ కేవలం యోధుడే కాకుండా మంచి పరిపాలకుడు కూడా ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారు ఆయన జీవితంలో ధైర్యం త్యాగం దేశభక్తి ప్రధాన లక్షణాలు 1689లో శత్రువుల చేతికి చిక్కినా తన ధర్మాన్ని విడిచిపెట్టలేదు అందువల్ల ఆయనను భారత చరిత్రలో అమర వీరుడిగా గౌరవిస్తారు ఛత్రపతి శంభోజీ మహారాజ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం ఆయన ధైర్యం త్యాగం దేశభక్తి మనందరికీ ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పంతకాని సమ్మయ్య, అక్కపాక మల్లయ్య, పవిత్రం శ్రీనివాస్, కోట్టే శంకరయ్య, దబ్బేటా వెంకటస్వామి, కుమ్మరి అశోక్, కోట్టే సతీష్, రామిళ్ళ కిరణ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, మద్ది నవీన్, గోనె మహేష్, కోట్టే రాజేశం, ఎస్ కే సలీం, సురేందర్, గజ్జల కిషోర్, తడకమాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల లబ్ధిదారులు వెంటనే గృహనిర్మాణాలు చేపట్టాలా చర్యలు చేపట్టాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలను చేపట్టేలా చర్యలు తీసుకోవాలనిభూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, జూన్ 2న నిర్వహించనున్న మాస్ గృహప్రవేశాలు, ఇల్లు మంజూరై నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారుల అంశాలపై గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎటువంటి ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఇండ్లు మంజూరై నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు అవగాహన కల్పించి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న మాస్ ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలు నిర్వహించాల్సి ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. అలాగే గృహ నిర్మాణ శాఖకు చెల్లించాల్సిన ఉపాధి హామీ పథకం నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని డిఆర్డీఓకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, గృహ నిర్మాణ శాఖ డిఈ శ్రీకాంత్, ఎంపీడీఓలు, గృహ నిర్మాణ శాఖ ఏఈలు డీఈలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి






**-ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి**
**-జిల్లా కలెక్టర్ సత్యశారద**

దుగ్గొండి, మే 14, ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో బడిబాట కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి చేర్పించారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటే నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు, ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ ప్రభుత్వం అందేవిధంగా చేస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు దీటుగా పనిచేస్తాయన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఇటీవల పదో తరగతి వార్షిక పరీక్షల్లో మల్లంపల్లి హైస్కూల్ విద్యార్థిని జనగం కావ్యశ్రీ 566 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారన్నారు. ఈ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అనంతరం విద్యార్థిని శాలువాతో బోకేలతో సన్మానించారు. అనంతరం వెంకటాపురంలో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతుల మొక్కజొన్నల బస్తాలను వేగవంతంగా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, డీఈవో రంగనాయుడు, ఎంఈవో వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భార్గవి, ఎంఆర్వో ముస్కు సమ్మక్క, ఎంపిడివో అరుందతి, స్థానిక సర్పంచ్ భూర్గు రాధిక చందుగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, మాజీ సర్పంచ్ తడుక కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను రక్షించుకోవాలి



దుగ్గొండి, మే 14, ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు టీఎంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి ప్రజాపాలన ప్రగతి నివేదికలో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కే అహ్మద్, కిరణ్‌కుమార్, సుశీల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

జనగామ టౌన్, మే 14 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రెండవ రోజైన గురువారం ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 395మంది విద్యార్థులకు గాను 20మంది పరీక్షకు గైర్హాజరు కాగా 375 మంది విద్యార్థులు (94.93శాతం) హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ 60మందికి గాను 9మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 51మంది విద్యార్థులు (85శాతం) హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం నిర్వహించి ద్వితీయ సంవత్సరానికి జరిగిన పరీక్షలకు గాను జనరల్ పరీక్షలకు 60మంది విద్యార్థులకు 60 మంది విద్యార్థులు (వందశాతం) హాజరయ్యారని, అలాగే ఒకేషనల్ పరీక్షలకు 46మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు కాగా, 44మంది విద్యార్థులు (95.65శాతం) హాజరయ్యారని తెలిపారు. జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి, డెక్ సభ్యులు సునంద, కృష్ణయ్య, ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. గురువారం రెండవరోజు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డీఐఈవో తెలియచేశారు.

## సీతారామచంద్రస్వామికి వెండిపూలమాల బహుకరణ



ఖానాపురం, మే 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని రామచంద్ర స్వామికి కరెంటు డిపార్ట్మెంట్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నాగయ్య శారద దంపతుల కుమార్తె బోడ వినీషా మహేష్ దంపతులు 240 గ్రాముల వెండి పూలమాలను ఖానాపూర్ సర్పంచ్ దాసరి రమేష్, ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు సమక్షంలో ఆలయ అర్చకులు నితీష్ శాస్త్రి వేదమంత్రాల నడుమ అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డె రాజశేఖర్, మచ్చిక శ్రీకాంత్, కామిశెట్టి సుధీర్, భూషణబోయిన శ్రావణ్, రాగం సతీష్, భూషణ బోయిన నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

బచ్చన్నపేట, మే 14 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ -జూనియర్ కళాశాలలో 2026 -27 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదలైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ భారతీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులైన విద్యార్థులు ఈనెల 13నుండి 25వరకు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. పదో తరగతి వార్షిక పరీక్షలలో సాధించిన మెరిట్ మార్కులు రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుందని స్పష్టంచేశారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను ఈనెల 27న నోటీసు బోర్డులో ప్రదర్శిస్తామని, 28 నుండి 30వరకు ధృవీకరణ పత్రాల పరిశీలన ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచితవిద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేస్తారన్నారు. వందమంది బాలికలకు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామని, నీట్, ఈఏపీసీఈటీ వంటి పోటీ పరీక్షలకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. అలాగే బ్యూటీవెల్నెస్, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ వంటి వృత్తివిద్యా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కలెక్టర్ వ్యవహారశైలిపై ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి

**- రక్షణ కమిటీ కన్వీనర్ ఎండి.సాదిక్ అలీ**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తున్న తీరు నియంతృత వైఖరివల్ల జిల్లాలో అనేకమంది ప్రజలు సహచార వివిధ శాఖల్లోని ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొని బయటికి చెప్పుకోలేక, చెపితే ఏమవుతుందో అన్న భయంతో బాధితులుగా మారుతున్నారని, గురువారం జనగామ కలెక్టర్ బాధితుల రక్షణ కమిటీ కన్వీనర్ సాదిక్ ఆలీ తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోదండరాంను కలిసి జనగామలో కలెక్టర్ నియంతృత్వ వైఖరిని వివరించి తగిన చర్య తీసుకోవలిసినదిగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ వైఖరివల్ల నష్టపోయిన బాధితుల కష్టాలు కోదండరాంకు తెలిపారు. జిల్లా కలెక్టర్‌గా జనగామ ప్రజల కష్టనష్టాలను తీర్చవలిసిన వ్యక్తి కంచె చేను మేసినట్లు గా వ్యవహరించడం ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని, అందుకు వెంటనే దిద్దుబాటు చర్యలకు ముఖ్యమంత్రి దృష్టికి తేవాల్సిన అవసరం ఉందని సాదిక్ ఆలీ కోదండరాంకు తెలిపారు. కోదండరాం మాట్లాడుతూ తప్పకుండా జనగామ ప్రజల కష్టాలు ప్రధాన కార్యదర్శి దృష్టికి తెస్తామని, ఆ తరువాత ముఖ్యమంత్రి దృష్టికి తెస్తామని సాదిక్ ఆలీకి తెలియచేశారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశం

తరిగొప్పుల, మే 14 ప్రభాతవార్త :



తరిగొప్పులమండలంలోని జాల్బాయ్ తండా గ్రామపంచాయతిలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశాన్ని గ్రామసర్పంచ్ సభావత్ అల్పతి నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రజాపాలనలో పేదోడి సొంతింటికల నెరవేరుతుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు భూక్య రజిత, పూల మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి సహకారంతో మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం సంతోషకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకళను నెరవేరుస్తున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వార్డు మెంబర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేరెంట్స్-టీచర్స్ సమావేశం

రఘునాథపల్లి, మే 14 ప్రభాతవార్త :



వెల్ది మోడల్‌స్కూల్ లో గురువారం మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం (పీటీఎం) ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలకుర్తి శ్రీధర్ అధ్యక్షత వహించారు. పాఠశాలలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని, తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రత్యేకబాధ్యత తీసుకోవాలని సూచించారు. "మా ఊరు-మా బడి" అనే భావన ప్రతీఒక్కరికీ ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ మోడల్‌స్కూల్‌లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా సమావేశంలో స్పందిస్తూ, మోడల్‌స్కూల్, వెల్దిలో ఎక్కువమంది విద్యార్థులను చేర్పించేందుకు తాము ముందుండి కృషి చేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, అమనగంటి బాలరాజు, పీఈటీ మారపాక రాజయ్య, గుగులోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు, జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించిలని, ములుగు జిల్లా జెడ్పీ పీఠాన్ని గెలుచుకుని మంత్రి సీతక్క కి కానుకగా ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గడప, గడపకు తీసుకొనిపోయి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలిని వంగ రవి యాదవ్ అన్నారు. గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్ విచ్చేసి రాబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ ఐకమత్యంతో పని చేసి ములుగు జిల్లా జెడ్పీ పీఠాన్ని మంత్రి సీతక్క కి కానుకగా ఇచ్చి, ములుగు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని మరోసారి నిరూపించాలి అని అన్నారు. ఈ సందర్భముగా వంగ రవి యాదవ్ మాట్లాడుతూ, రాబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న



పథకాలను ప్రతి ఇంటికి, ప్రతి గడపకు చేర్చి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మంత్రి సీతక్కకి జెడ్పీ పీఠాన్ని కానుకగా ఇవ్వాలని అన్నారు. గోవిందరావుపేట మండలం అంటేనే కాంగ్రెస్ పార్టీ అడ్డా అని, అందులో మన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సొంత మండలం కాబట్టి ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని సూచించారు. మంత్రి సీతక్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి ఇంటికి చేర్చేలా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మంత్రిగా సీతక్క ప్రమాణ స్వీకారం చేసిన రెండు సంవత్సరాల్లోనే గోవిందరావుపేట మండలానికి 25 కోట్లతో అంతర్గత రోడ్లు ఇచ్చారని, లక్నవరం సరస్సుకు గోదావరి నది జలాలు తరలించి, రైతులకు సాగునీరు కష్టాలు లేకుండా చేసింది అని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మండలంలో నాలుగు వందలకు పైగా పేదలకు సొంతింటి కలను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, మహిళా సాధికారత లక్ష్యంగా ప్రతి మహిళను అభివృద్ధి చేయాలనే కాంక్ష్యతో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తుంది అని అన్నారు. కావున ములుగు జిల్లా జెడ్పీ పీఠాన్ని గెలిపించి మంత్రి సీతక్క కి కనుక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, స్థానిక సర్పంచ్ లావుడియా జోగా, గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర రావు, ములుగు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కుక్కల నాగరాజు, షర్ఫొద్దీన్, భూక్యా రాజు, సప్పిడి సతీష్, గుంటోజు నిరంజన్ చారి, మాజీ ఎంపీటీసీ లావుడియా రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండెబోయిన రమేష్, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి ఒడ రాజు, సహకార సంఘ డైరెక్టర్ బోయిని రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గందె రాజు, కోగిల రాంబాబు, మైనారిటీ నాయకులు హాజీ పాషా, గొంది కిరణ్, అనిత, వినోద, తొడుసు కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## యువతి ఆత్మహత్య

ప్రభాత వార్త వాజేడు



ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన దుంప ప్రేమలత (23) యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గోరుకొండ గ్రామానికి చెందిన యువతి తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి చెందిన చిడెం రవికుమార్ అనే యువకుడితో ప్రేమలో పడింది 10 నెలల క్రితం అబ్బాయి ఇంటికి వచ్చి ఇద్దరు సహజీవనం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య గొడవలు జరగడంతో యువతి దుంప ప్రేమ లత క్షణికావేశంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గమనించిన బంధువులు కొన ఊపిరి తో ఉండడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి చనిపోయినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు ఎస్సై తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతుంది మృతి చెందిన యువతీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

**సోమలగడ్డగ సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేసిన డిఎస్పీ రవీందర్, సిఐ దయాకర్,పసర ఎస్సై తాజుద్దీన్.**

గోవిందరావుపేట ప్రభాత వార్తా




బోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పసర ఎస్ ఐ తాజుద్దీన్ గురువారం సోమలగడ్డ క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి డిఎస్పీ రవీందర్ పలు కీలక సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ, పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాల తనిఖీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిరక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుంచి జరిగే పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, అటవీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరదలకు ముందస్తు సన్నద్ధత

**ముంపు ముప్పునుసమర్థవంతంగా ఎదుర్కోవాలి**

**: కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లాలో అధిక వర్షాల వల్ల ఏర్పడే వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్, మాక్ డ్రిల్ కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. వివేకానంద కాలనీ, కృష్ణన్ కాలనీ, పల్సాబ్‌పల్లి, ములుగు ప్రాంతాల్లో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, సెర్చ్ అండ్ రెస్క్యూ చర్యలు, శాఖల మధ్య సమన్వయంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## చిరకాల స్వప్నం నెరవేరుతున్న శుభఘట్టం

**శిల్పకళ పనులు ప్రారంభం భక్తితో నిండిన అభ్యుదయ కాలనీదైవ కార్యంలో భాగస్వాములు కావాలని నిర్వాహకుల పిలుపు**

**రామనామ స్మరణతో మోగిన రామాలయ ప్రాంగణం**

**సీతారాముల ఆశీస్సులతో భక్తిమయంగా దేవాలయ పనులు మొదలు..**

**భక్తులసహకారంతో ఊపందుకున్న రామాలయ పనులు**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలోని పసర గ్రామం అభ్యుదయ కాలనీలో మన చిరకాల స్వప్నమైన శ్రీ సీతారామాలయం నిర్మాణం, శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులతో, భక్తుల సహకారంతో ఘనంగా ప్రారంభమైంది. భక్తి, ఐక్యత, సేవా భావానికి ఇది నిలువెత్తు సాక్ష్యం. ప్రస్తుతం ప్రసిద్ధ శిల్పి విచ్చేసి దేవతా విగ్రహాల శిల్పకళ పనులను ప్రారంభించారు. రాతిపై దైవ రూపాలు చెక్కుచెదరకుండా మలిచే ఆ కళాకారుల చేతి పనితనం చూస్తే మనసు ఆనందంతో నిండిపోతుంది. ప్రతి చెక్కులో భక్తి, ప్రతి మెట్టులో శ్రద్ధ కనిపిస్తుంది. ఒక దేవాలయం కేవలం రాయి, సున్నంతో కట్టిన భవనం కాదు. అది సమాజానికి ఆధ్యాత్మిక కేంద్రం, పిల్లలకు సంస్కార కేంద్రం, పెద్దలకు శాంతి నిలయం. మన కాలనీకి ఇది గర్వకారణం. పండుగలకు, ఉత్సవాలకు, నిత్య పూజలకు ఇది వేదికగా నిలవనుంది. భవిష్యత్ తరాలకు మన భక్తి సంప్రదాయాలను అందించే వారధిగా మారుతుంది. ఈ పవిత్ర కార్యం త్వరితగతిన పూర్తి కావాలంటే అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరం. ధనంతో, శ్రమతో, మాటతో ఎవరికి తోచిన విధంగా వారు తోడ్పాటు అందించి ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాము. చిన్న సహాయం అయినా భగవంతుని దృష్టిలో మహత్తరమైనదే. శ్రీ సీతారాముల కరుణతో, మన ఐక్యతతో ఈ రామాలయం త్వరలోనే పూర్తయి లోక కళ్యాణానికి దీపస్తంభంగా వెలుగొందుతుందని ఆశిస్తున్నాము.



## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

**మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు పిలుపు**

ప్రభాతవార్త వాజేడు



బడిబాట ప్రణాళికలో భాగముగా ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నందు గురువారం పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బడి ఈడు వయస్సు గల ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించడం జరిగినది. అలాగే ప్రభుత్వ పాఠశాలలో గల మౌలిక వసతులు డిజిటల్ తరగతులు తి၊ ఆధారిత వంటి అంశాలను తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగినది. ఈ విద్యా సంవత్సరానికి మండలంలో గత విద్యా సంవత్సరం కంటే పది శాతం విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరిగేటట్టుగా సహకరించాలి. ఈ విద్యా సంవత్సరం మన మండలమునకు 6 ప్రీ ప్రైమరీ పాఠశాలలు కావాలని ప్రతిపాదనలు పంపించడం జరిగినది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామ ప్రజా ప్రతినిధులు, తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు, భాగస్వామి కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ రవాణా ముప్పుపై పసరలో చైతన్య సదస్సు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

పసర గ్రామంలో మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సెయింట్ మేరీస్ కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ మరియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వర్ద్ సంస్థ డైరెక్టర్ నిమ్మగడ్డ మహేశ్వరి, సిస్టర్ మేరీ జార్జి పాల్గొన్నారు. సదస్సులో ఎవరు అక్రమ రవాణాకు గురవుతున్నారనే అంశంపై వివరించారు. బాలబాలికలు, యువతులు, పేదరికంలో ఉన్న కుటుంబాలు ప్రధాన లక్ష్యంగా ఉన్నాయని తెలిపారు. చిన్నారుల కిడ్నాప్ విధానాలను, అక్రమ ముఠాల




పనితీరును ఉదాహరణలతో వివరించారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. యువత అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులను గుర్తించాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. స్త్రీ పురుషులు సమానంగా ఈ సమస్యపై పోరాడాలని వక్తలు పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అవగాహన కల్పించడం ద్వారానే ఈ ముప్పును నివారించవచ్చని తెలిపారు. మానవ అక్రమ రవాణా మానవత్వంపై మాయని మచ్చ అని అన్నారు. ఐక్యతతో, సహకారంతో మాత్రమే దీనిని అరికట్టగలమని స్పష్టం చేశారు. ఈ సదస్సు ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## ఏటూరునాగారం వార్త

## విద్యతోనే అభివృద్ధి.బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి..

### ఎంఈఓ గొంది దివాకర్.

గోవిందరావుపేట ప్రభాతవార్త.



గోవిందరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ గొంది దివాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా హాజరయ్యారు. విద్య తోనే అభివృద్ధి అని,బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పేరెంట్స్, టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఇటీవల పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు మాద్యాల నాగమణి, సర్పంచ్ జోగా నాయక్ ,ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ ప్రజ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

### ప్రజా సమస్యలకు గ్రామాల్లోనే పరిష్కారం

### మంత్రి సీతక్క

### 10 గ్రామాల ప్రజల నుంచి వినతులు స్వీకరణ

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా–శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మీపురం, ముప్పనపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమాలకు 10 గ్రామాల ప్రజలు హాజరై తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, కొత్త పనులకు శంకుస్థాపనలు చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు.

## లక్ష్మీపురంలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

### ముప్పనపల్లిలో రోడ్డు పనులకు శంకుస్థాపన

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో పాల్గొన్నారు. అనంతరం ముప్పనపల్లి గ్రామంలోని బోరెగూడెం నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.145 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే సీఆర్ఆర్–ప్లైయిన్ నిధులతో రూ.115 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్స్‌ను ప్రారంభించారు. ఏఎస్పీ మనన్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ., సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

### రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరగాలి

### మంత్రి సీతక్క

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గుర్రేవుల గ్రామంలోని మాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యాచర్ మిషన్ ద్వారా వడ్ల తేమ శాతాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడిన మంత్రి, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రవాణా లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

బయ్యారం,ప్రభాత వార్త,మే 14.



వడ దెబ్బతో వ్యక్తి మృతి చెందిన సంఘటన బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం..వెంకట్రాంపురం గ్రామానికి చెందిన ఎర్రమళ్ళ రాము (45) గ్రామంలో అందరిని అక్కా, బావ అంటూ పలకరించుకుంటూ కలుపుగోలుగా పలకరిస్తూ జీవనం సాగిస్తుండేవాడు. గత రెండు రోజులుగా వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు మహబూబాబాద్ అక్షయ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు..రాము పరిస్థితి విషమించి ఆసుపత్రిలో గురువారం సాయంత్రం 5 గంటలకు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లి భారతమ్మ,తండ్రి వెంకన్న కుమారుడిని మరణంతో కన్నీరుమున్నీరయ్యారు..ఈ ఘటన తో వెంకట్రాంపురం గ్రామంలో విషాదచ్ఛాయాలు అలుముకున్నాయి.

## జగ్గని ఒర్రె ప్రక్షాలన పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో గల జగ్గని ఒర్రె ను రూ 2,4 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మరమ్మతు పనులకు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు, దశాబ్దాల కాలంగా ఈ ప్రాంత ప్రజలు ఒర్రె వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రక్షాలన కోసం ఏళ్ల తరబడి సమస్య పరిష్కరించాలని కోరారు, ఇదే సమస్యపై నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే సత్యం కూడా అసెంబ్లీలో ప్రస్తావించారు, ఎట్టకేలకు మరమ్మతు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎమ్మెల్యే సత్యం ఈ మేరకు సంబంధిత నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు, ఇదిలా ఉండగా, రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మడలేశ్వర స్వామి ఆలయం లో జరుగుతున్న బోనాల పండుగకు ఎమ్మెల్యే పాల్గొన్నారు, ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు, కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జయ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ ట్రాలీ నుంచి పడి బాలుడు మృతి

### వెంకటాపురం మండలంలో విషాదం

### అతివేగమే ప్రమాదానికి కారణమా..?

### కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

వెంకటాపురం, మే 14 (ప్రభాత వార్త):



వెంకటాపురం మండలంలోని బెస్తగూడెం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్ ట్రాలీ నుంచి ప్రమాదవశాత్తు కిందపడిన ఓ బాలుడు చికిత్సకు తరలిస్తుండగా మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈరోజు మధ్యాహ్నం సుమారు 1:20 గంటల సమయంలో బెస్తగూడెం గ్రామానికి చెందిన బట్ట విద్యాసాగర్ (15) ట్రాక్టర్ ట్రాలీలో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడినట్లు తెలిపారు. ఈ ఘటన మంచర్ల సంజీవరావు ఇంటి సమీపంలో చోటుచేసుకుంది. ప్రమాదంలో విద్యాసాగర్ ఛాతి భాగంలో తీవ్ర గాయాలు కావడంతో వెంటనే వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు సమాచారం. ట్రాక్టర్‌ను నడుపుతున్న తోకల మహేష్ అతివేగంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని మృతుడి తల్లి బట్ట సావిత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వెంకటాపురం ఎస్సై తెలిపారు.

## ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

### కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ఓటరు జాబితా ప్రత్యేక సవరణను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సూచించారు. న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, డూప్లికేట్ ఓట్ల గుర్తింపు వంటి అంశాలపై చర్చించారు. ఇంటింటి ధృవీకరణ కోసం బూత్ లెవెల్ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఎమ్మెల్యే నాయిని తీవ్ర ఆగ్రహం

**మే 14, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :**



కేంద్ర మంత్రి బండి సంజయ్ పై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరువు కాపాడుకోవడానికి బండి సంజయ్ పవిత్రమైన దేవుళ్ల పేర్లు ఉపయోగించడం సిగ్గుచేటని మండిపడ్డారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి బీసీ వాదాన్ని తెరపైకి తీసుకురావడం దురదృష్టకరమన్నారు. తప్పు చేయకపోతే బండి భగీరథ్ విచారణకు ఎందుకు హాజరు కావడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధిలో శూన్యంగా ఉన్న బీజేపీ మతాల పేరుతో ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. బండి సంజయ్ వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, కేంద్ర మంత్రి కుటుంబానికి ప్రత్యేక న్యాయం ఉండదన్నారు. తెలంగాణకు చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు ఈ వ్యవహారంపై నోరు మెదపకపోవడం వెనుక పార్టీ వైఖరి ఏమిటో చెప్పాలన్నారు. సామాన్యులకు ఒక న్యాయం, కేంద్ర మంత్రి కొడుకుకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. బండి సంజయ్ తన కుమారుడిని వెంటనే పోలీసులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. బీజేపీలో తప్పు చేసి "జై శ్రీరామ్" అంటే మాఫీ దొరికే పరిస్థితి నెలకొందని విమర్శించారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. తెలంగాణ సమాజానికి మంచి చేసి బీజేపీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. బీజేపీకి బండి సంజయ్ వ్యవహారంతో సంబంధం లేదంటే వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజలను మోసం చేయడం బీజేపీకి అలవాటైందని ఆరోపించారు. రాజకీయ స్వలాభాల కోసం దేవుళ్లను అడ్డుపెట్టుకుని చేసే చర్యలను ప్రజలు ఉపేక్షించరన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



**పరకాల మే 14 (ప్రభాతవార్త )**

గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో పరకాల, నడికూడ మండలంలో వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని గురువారం పరకాల, నడికుడ మండలంలోని హైబోథ్ పల్లి వెంకటాపూర్,నాగారం, అలియాబాద్, వేల్లంపల్లి,పులిగిల్ల, గ్రామాలలో పోచంపల్లి ఫౌండేషన్ నిర్వాహకులు చందా కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా నడికూడ మండల మాజీ వైస్ ఎంపీపీ పోచంపల్లి ఫౌండేషన్ నిర్వాహకులు చందా కుమార్ గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణ ద్వారా మహిళలకు కేవలం కుట్టుపనే కాకుండా, ఆధునిక డిజైన్లు, గార్మెంట్ మేకింగ్‌లో మెళకువలు నేర్పించడం జరుగుతుందన్నారు.ఆర్థిక తోడ్పాటు తో పాటు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు సొంతంగా ఉపాధి పొందేలా అవసరమైన బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తామన్నారు.మహిళలు ఇంటి వద్దే ఉంటూ గౌరవప్రదమైన ఆదాయాన్ని గడించడానికి ఈ శిక్షణ ఒక చక్కని అవకాశం అని అన్నారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ కుమార్ ,కొక్కిరాల రాకేష్ రావు, సమన్వయ సమితి సభ్యులుచింతిరెడ్డి సంబరెడ్డి, నందికొండ గణపతి రెడ్డి నందికొండ జైపాల్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య సురేందర్ రావు, కోరే రమేష్, ఆముదాలపెల్లి అశోక్ గంట సమ్మిరెడ్డి,హైబోత్ పల్లి సర్పంచి కాసాగాని సంపత్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ విద్యాసాగర్ రావు చంద్రకళ నాగారం గ్రామ సర్పంచ్ ఏరుకొండ రమాదేవి శ్రీనివాస్, పులిగిల్ల సర్పంచి ఇనుగాల ఐలయ్య,అలియాబాద్ గ్రామ సర్పంచి శాతరాసి సనత్,వేల్లంపల్లి మాజీ సర్పంచ్ గంట విజయ, పాలకుర్తి సదానందం నల్ల రాజిరెడ్డి , బిఆర్ఎస్వి జిల్లా మాజీ కోఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు ఇంగిలి వీరేష్ రావు, రామంచ రాజు, పిట్ట సునీల్, బండి వెంకటేష్ వివిధ గ్రామా ల వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి
## ఆర్డీవో డాక్టర్ నారాయ

**పరకాల మే 14 (ప్రభాత వార్త )**



వయోవృద్ధులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ అన్నారు.గురువారం పరకాల పట్టణంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో ప్రగ తి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ హైదరాబాదులోని శంకర కంటి ఆస్పత్రి వారి చే ఉచిత కంటి, బిపి షుగర్ పరీక్షలు నిర్వహించారు.ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు క్యాంపుకు పరకాల ఆర్డిఓ నారాయణ హాజరై మాట్లాడుతూ పరకాల లో నిర్వహించిన డే కేర్ సెంటర్ ను 60 సంవత్సరాలు దాటిన వయవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డే కేర్ సెంటర్ కు సంబంధించిన ప్రభుత్వం తరఫున మంజూరు చేసి వయోవృద్ధుల సంక్షేమం కొరకు పాల్పడతానని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రగతి సేవా సంస్థకు ఉచిత మేఘ హెల్త్ క్యాంప్ కు వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్న పరకాల గ్రామీణ ప్రాంత ప్రజలు, అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.హెల్త్ క్యాంప్ నిర్వహించిన శంకర కంటి ఆస్పత్రి వారు సుమారుగా 200 మంది వరకు కంటి పరీక్షలు చేసి అందులో 70 మంది వరకు కంటిలో పొరలు శుక్లములు వచ్చినట్టుగా గుర్తించి వారికి ఉచితంగా బస్సులో హైదరాబాద్ కంటి ఆసుపత్రి తీసుకెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపిస్తామని చెప్పారు. వయోవృద్ధులు ప్రతి రోజు డే కేర్ సెంటర్ కి వచ్చి సద్వినియోగం చేసుకోగలరని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిఎంహెచ్ వో అప్పయ్య, డి డబ్ల్యూ ఓ విశ్వజా, అనురాగ హెల్పింగ్ అండ్ సొసైటీ నిర్వాహకురాలు అనితారెడ్డి, సి డిపిఓ స్వాతి,ఏ సిడిపిఓ సింధూ రాణి, జూనియర్ అసిస్టెంట్ రేవంత్,ఎఫ్ ఆర్ ఓ రవికృష్ణ డి.హెచ్.ఇ కో ఆర్డినేటర్ కళ్యాణి, జిఎస్ మానస, స్వర్ణలత, 22వ వార్డు కౌన్సిలర్ అల్లే దశరథం కాళేశ్వరం మహాదేవపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుంటూజు వెంకన్న ఆప్తాలమిక్, ప్రగతి సేవాసమితి సెక్రెటరీ గదల జాన్ సూపరిండెంట్ రాజకుమార్, శివ, పరకాల వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు ఆర్ నరసింహులు, డా జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డిది వివక్షపూరిత వైఖరి
### బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి

**పరకాల మే 14 (ప్రభాత వార్త )**



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రం లోని అన్నివర్గాలను సమా నంగా చూడటం లేదని, పాలనలో స్పష్టమైన వివక్ష చూపుతున్నారని బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి ఒక ప్రకటనలో ఆరోపించా రు.హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థికసాయం అంది ంచడాన్ని ఆయన ప్రస్తావించారు. రాష్ట్రం నుండి సుమారు 7000 మంది యాత్రకు వెళ్తున్నారని, అంటే దాదాపు 7కోట్ల ప్రజా ధనాన్ని ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. భక్తి భావంతో చేసే పనులను స్వాగతిస్తామని, ఆ డబ్బు ప్రజల సొత్తని గుర్తు చేశారు. మేడారం జాతర సమయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరును తిరుపతి తీవ్రంగా తప్పుబట్టారు. వరంగల్ నుండి రూ.250 ఉన్న ధరను రూ.500కి పెంచారని.పరకాల నుండి రూ.200 ధరను రూ. 400 కి పెంచి సామాన్య భక్తులపై భారం మోపారని మండిపడ్డారు. రాష్ట్రంలోని దేవాలయాల ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.500 నుండి రూ.600 కోట్ల ఆదాయం వస్తోందని, కానీ ప్రభుత్వం మాత్రం హిందూ పండుగలు, జాతరల సమయంలో సౌకర్యాలు కల్పించాల్సింది పోయి ధరలు పెంచి ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూడాల్సిన బాధ్యతను మర్చిపోతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా ఓటు బ్యాంకు రాజకీయాలు పక్కన పెట్టి, అన్ని వర్గాల ప్రజలను సమానంగా గౌరవించడం నేర్చుకోవాలని పాలకుర్తి తిరుపతి హితవు పలికారు




## హనుమకొండ సాయిబాబా టెంపుల్ లో ఉచిత కిడ్నీ పరీక్షలు



**మే 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

హనుమకొండలోని సాయిబాబా మందిరంలో గురువారం ఉచిత కిడ్నీ మరియు యూరాలజీ వైద్య శిబిరానికి భక్తుల నుండి విశేష స్పందన లభించింది. ఈ మధ్యకాలంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శరణ్య ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ బి.వి. రెడ్డి , డాక్టర్ పూర్ణ, సిబ్బంది రాకేష్ ,రజిని శృతి, గౌరీ ,పవన్ కళ్యాణ్ పాల్గొని భక్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. కిడ్నీ సమస్యలు, మూత్ర సంబంధిత ఇబ్బందులు, రాళ్లు, నడుము నొప్పి వంటి సమస్యలపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర చైర్మన్ మతుకు మల్లి హరగోపాల్, ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, వెయ్యిగండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 60 మంది భక్తులను పరీక్షించి తగిన వైద్య సూచనలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వైద్యులు సూచించారు. ఉచిత వైద్య సేవలు అందించిన శరణ్య ఆసుపత్రి వైద్య బృందాన్ని మందిర నిర్వాహకులు అభినందించారు

## నిరుపేద కుటుంబానికి అండగా పూర్ణచారి

**పరకాల, మే 14 (ప్రభాత వార్త )**



పరకాల మున్సిపాలిటీ 17వ వార్డు పరిధిలోని బోళ్ల సరోజన మృతి చెందడంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఉండడానికి సొంత ఇల్లు కూడా లేకపోవడంతో మృతదేహాన్ని పశువుల సంత మైదానంలో ఉంచి, దాతల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ విషయం తెలుసుకున్న పరకాల మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణచారి గురువారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన కోరారు.పూర్ణచారి చూపిన మానవత్వానికి స్థానికులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ మంజుల, కోమల, రత్నమాల, బిజెపి నాయకులు దుబ్బాసి కృష్ణ ప్రసాద్, సంఘ పురుషోత్తం, దాసరి రవి, సంఘ నరేష్, రాజేష్, సాగర్, రవీందర్, దిలీప్, వెంకటేష్, అశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

# గీసుగొండలో ప్ర ప్రథమంగా మొదలైన విద్యావిప్లవం రాష్ట్రమంతావ్యాప్తి

## సర్పంచ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో

## ప్రభుత్వ బడుల బలోపేతానికి

## భారీ ప్రజా ఉద్యమం

**గీసుగొండ, మే 14 ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గీసుగొండ గ్రామం విద్యా చైతన్యానికి కేంద్రబిందువుగా మారింది. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి గ్రామ పంచాయతీ వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ గ్రామంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంటింటికీ వెళ్లి ప్రీ ప్రైమరీ విద్యార్థుల ఎన్రోల్మెంట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేరాలని ప్రోత్సహిస్తూ సాగిన ఈ కార్యక్రమం ప్రజల్లో గణనీయమైన స్పందనను పురికొల్పింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ నాయకత్వం వహించడం విశేషంగా నిలిచింది. ప్రభుత్వ బడులను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన చేసిన ఈ పిలుపు గ్రామంలో కొత్త విద్యా ఉద్యమానికి దారితీసింది. "మన పిల్లలను మనమే ప్రభుత్వ బడుల్లో చేర్పించి, గ్రామ స్థాయిలోనే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసుకుని పిల్లలకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించుకుందాం అనే ఆయన సందేశం సమావేశంలో తల్లి తండ్రుల హృదయాలను తాకింది. తదనంతరం గ్రామ పంచాయతీలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పిటిఎం) సమావేశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ (ఐఎఎస్), రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వరంగల్ సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, సెక్టోరియల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎమ్మార్వో ఎం.డి. రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎంఈఓ ఎస్. రవీందర్ తదితరులు హాజరై ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతంపై విస్తృతంగా



చర్చించారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాకర్ సభ్యుల చురుకైన భాగస్వామ్యం మండలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సామాజిక చైతన్యాన్ని విద్యా ఉద్యమంతో మిళితం చేస్తూ వాకర్స్ అసోసియేషన్ చూపిన ఉత్సాహం ఈ కార్యక్రమానికి కొత్త శక్తిని ఊ పందించింది. ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పెరగడం ద్వారా విద్యా వ్యవస్థ మరింత బలపడుతుందని, ప్రతి తల్లిదండ్రి ఆర్థిక భారం కూడా తగ్గుతుందని అందువల్ల ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఎంపీడీవో కృష్ణవేణి మాట్లాడుతూ మన విద్యార్థులు మన పాఠశాలల్లో చదివితేనే ప్రభుత్వ బడులు స్థిరంగా అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, బట్టలు, మధ్యాహ్న భోజనం, నోట్‌బుక్స్, విద్యార్థులకు అవసరమున్న ప్రతి ఒక వస్తువును ఒక కిట్టు రూపంలో ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉంది. అదే కాకుండా పోషకాహారం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని వివరించారు. రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గుణాత్మక విద్యను అమలు చేయడానికి ప్రభుత్వం అహర్నిశలు పాటు పడుతుందని దాని కొరకు విద్యావ్యవస్థలో ఆధునిక మార్పులు జరుగుతున్నాయని పోయిన సంవత్సరం నుండి నూతనంగా కృత్రిమ మేధాకు సంబంధించిన విజ్ఞానాన్ని పిల్లలకు అందిస్తుందని ఈ సంవత్సరం దానిపై ప్రత్యేక దృష్టిని పెట్టి దాని కొరకు ప్రభుత్వం



సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఎఫ్ఎల్ఎన్ ద్వారా ప్రాథమిక స్థాయిలో భాషా, గణిత నైపుణ్యాలను బలోపేతం చేయడం, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణలు, హైస్కూల్ స్థాయిలో ఎల్ఐపి ప్రోగ్రామ్, కంప్యూటర్ ఆధారిత బోధన, ప్రీప్రైమరీ తరగతుల ప్రారంభం వంటి సంస్కరణలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే జూన్ 12 నుంచి అల్పాహార పథకం ప్రారంభం కానుందని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ మరోసారి స్పష్టంగా మాట్లాడుతూ ప్రభుత్వ బడులను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయిలో అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన వసతులు, నూతనంగా ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం ద్వారా గీసుగొండను విద్యా అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా మారుస్తామని ఆయన పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ వై.వి. గణేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో బాధ్యతగా వ్యవహరించాలని, పాఠశాలలను పచ్చదనంతో నిండిన పర్యావరణహిత కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆటపాటలతో కూడిన బోధన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ మొత్తం కార్యక్రమం గీసుకొండ గ్రామాన్ని ఒక్కరోజులోనే విద్యా ఉద్యమ కేంద్రంగా మార్చింది. సర్పంచ్ నాయకత్వం, వాకర్స్ అసోసియేషన్ చురుకైన భాగస్వామ్యం, అధికారుల సమన్వయంతో ప్రభుత్వ బడుల పునరుజ్జీవనానికి బలమైన సందేశం వెలువడినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు.

# వరంగల్ వార్త

## చెరువు లో చేపలు మృతి

**వరంగల్ సిటి మే14 ప్రభాతవార్త**



వరంగల్ నగరం లో చిన్న వడ్డేపల్లి చెరువు లోని చేపలు పెద్ద మొత్తంలో మృతి చెందాయి. చెరువులో పెంచుతున్న చేపలు మృతి చెంది నీటిపై తేలడంతో స్థానికంగా కలకలం రేగింది. వందలాది క్వింటాళ్ల చేపలు మృత్యువాత పడటంతో మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఉదయం చెరువు వద్దకు వెళ్లిన మత్స్యకారులకు చనిపోయిన చేపలు కుప్పలు తెప్పలుగా నీటి పై తేలుతూ కనిపించాయి. దానితో ఒక్కసారిగా వందల క్వింటాళ్ల చేపలను చూసి ఆందోళన చెందారు. కాగా చెరువులోని నీరంతా కలుషితమైపోయిందని, అందుకే ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎండల తీవ్రత పెరగడం వలన నీటిలో కాలుష్యం పెరిగి ఆక్సిజన్ స్థాయి తగ్గి చేపలు ఊపిరాడక చనిపోయి ఉండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. లేదా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు విష పూరిత మైనవి ఏమైనా నీటి లో కలిపార అని అనుమానం చెందుతున్నారు. ఏది ఏమైనా లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న తమకు ఈ నష్టం వల్ల కోలుకోలేని దెబ్బ తగిలిందని మత్స్యకారులు వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించి, చేపల మృతికి గల అసలు కారణాలను వెలికి తీసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ముమ్మరంగా జనగణన సర్వే

### పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఇ. జోనా

**వర్ధన్నపేట/మే 14 ప్రభాత వార్త**

భారత జనగణన - 2027 కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ ఇ. జోనా గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్యూమరేటర్లు వివరాలు సేకరిస్తున్న తీరును ఆయన దగ్గరుండి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్యూమరేటర్లకు , ప్రజలకు పలు సూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా, ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబ వివరాలను సేకరించాలి. బ్లాక్ వారీగా కేటాయించిన ప్రతి ఇంటిని తప్పనిసరిగా సర్వే చేయాలి. సర్వే పూర్తయిన వెంటనే సదరు ఇంటికి నంబర్‌ను కేటాయించాలని ఆదేశించారు. జనాభా వివరాలతో పాటు ప్రభుత్వం సూచించిన ఇతర ముఖ్యమైన సమాచారాన్ని సమగ్రంగా నమోదు చేయాలి. జనగణన అనేది దేశాభివృద్ధిలో కీలకమైన ఘట్టమని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు ఎన్యూమరేటర్లకు తమ కుటుంబానికి సంబంధించిన సరైన వివరాలను అందించి సహకరించాలని కోరారు. ఈ సర్వే ద్వారా వచ్చే గణాంకాల ఆధారంగానే భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన జరుగుతుందని ఆయన వివరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది , ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా వారోత్సవాలు

**వర్ధన్నపేట/మే 14 ప్రభాత వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, గురువారం వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోశయ్య నిర్వహించగా ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ భరత్ పాల్గొని గ్రామంలోని ప్రజలకు , విద్యార్థులకు వివిధ రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి , అవసరమైన వారికి ఉచితంగా కళ్ళద్దాలను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా డాక్టర్ భరత్ సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రాజు, డాక్టర్ జి. రజిత, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. సంధ్య, ప్రోగ్రాం ఆర్గనైజర్ డాక్టర్ పి. సుధారాణి పాల్గొన్నారు. వీరితో పాటు డాక్టర్ బి. విష్ణుకుమార్ రెడ్డి, డాక్టర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ సిహెచ్. స్నేహలతా రెడ్డి, డాక్టర్ సంపత్ రెడ్డి, డాక్టర్ పి. శ్వేత, కె. జోష్న విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బుర్ర రాములు యాది సబ

**వరంగల్ సిటి మే14 ప్రభాతవార్త**



ప్రజలపై రాజ్యం చేసే అకృత్యాలను, హక్కుల ఉల్లంఘనలను ప్రశ్నించిన ప్రజల మనిషి డాక్టర్ బుర్ర రాములు అని పలువురు ప్రజాస్వామిక వాదులు పేర్కొన్నారు. గురువారం ఖిలా వరంగల్ లో మానవ హక్కుల నేత డాక్టర్ బుర్ర రాములు15వ యాది సభను జిల్లా హక్కుల నేతలు ప్రజాస్వామికవాదులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా బుర్ర రాములు చిత్రపటానికి ఆయన కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించి జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బండి కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కడారి భోగేశ్వర్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, బుర్ర రాములు కూతురు జన మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు పాలకుర్తి సత్యం సాదు రాజేష్ పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ తదితరులు మాట్లాడారు. డాక్టర్ బుర్ర రాములు విద్యార్థి దశ నుండే ప్రగతిశీల భావాలు కలిగి విప్లవ విద్యార్థి సంఘ నిర్మాణానికి కృషి చేశాడని అన్నారు. కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీ ల ప్రభుత్వాలు చేసిన బూటకపు ఎన్కౌంటర్లను తమ సంఘ నిజనిర్ధారణ కమిటీ ద్వారా వాస్తవ విషయాలను ప్రజలకు తెలిపేవారని అన్నారు. ప్రజల హక్కుల రక్షణ కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించుటకు పని చేయడమే డాక్టర్ బుర్ర రాములు కు మనం అందించే ఘనమైన నివాళి అని వారు తెలియజేశారు. ప్రజాస్వామిక వాదులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం కావాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ అంశంపై గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న యూనిట్లకు పెగ్ మార్కింగ్, సబ్ డివిజన్ రికార్డ్ త్వరగా చేయాలని ఎడి ల్యాండ్ అండ్ సర్వేని ఆదేశించారు. దేవాదులకు సంబంధించిన ఎస్‌డీఆర్ పూర్తయిన యూనిట్ లకి ప్రిలిమినరి నోటిఫికేషన్ ఇవ్వాలని, యూనిట్ 2, ఎన్‌డీసీ కి తెలిపారు. కొత్త ప్రాజెక్ట్‌లకు కావలిసిన భూ సేకరణకు సంబంధించిన ప్రపోజల్స్‌ని జియో ట్యాగింగ్ చేసి ఇవ్వాలని ఇంజనీరింగ్‌శాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజు, ఇరిగేషన్ ఎస్ఈ సీతారామ్, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ మన్యంకొండా, భూసేకరణ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమోహన్, ఇరిగేషన్ శాఖ డిఈ, ఏఈలు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లాలో జరుగుతోన్న మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మొక్కజొన్న కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొనుగోలుకేంద్రాల్లో గన్నిబ్యాగుల లభ్యత, అదనపు హమాలీల ఏర్పాటు, గోదాముల సామర్థ్యం, రవాణా సదుపాయాలపై మార్క్‌ఫెడ్ అధికారిని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటదిగుబడి అధికంగావచ్చే కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధవహించాలని, అక్కడ అవసరమైన సిబ్బంది, హమాలీలు, గన్ని బ్యాగులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. వేసవితీవ్రతను దృష్టిలో ఉంచుకుని రైతులసంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని, ప్రతీకేంద్రంలో కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, డీఏఓ అంబికా సోనీ, ఆత్మ డీపీడీ విజయ శ్రీ, డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్‌డీవో నూరుద్దీన్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్ వ్యక్తికి వారం రోజుల జైలు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు**
**- ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరిక**



**బచ్చన్నపేట, మే 14 ప్రభాతవార్త :**
మద్యంసేవించి వాహనం నడిపేవారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఒక వ్యక్తికి కోర్టు వారం రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. చినరామంచర్ల గ్రామానికి చెందిన దర్శనం ఆంజనేయులు అనే వ్యక్తిని పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నారు. పోలీసులు నిర్వహించిన రెగ్యులర్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఆంజనేయులు మద్యంసేవించి వాహనం నడుపుతూ దొరికిపోయారు. బ్రీత్ అనలైజర్ టెస్టుల్లో నిబంధనలకు మించి ఆల్కహాల్‌శాతం నమోదుకావడంతో పోలీసులు అతనిపై కేసునమోదు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పోలీసులు జనగామ న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసును విచారించిన మేజిస్ట్రేట్ సందీప్, ఆంజనేయులుకు ఏడురోజుల జైలుశిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. జరిమానాతో సరిపెట్టకుండా, సమాజంలో మార్పురావాలనే ఉద్దేశంతో ఈ కఠిన శిక్ష విధించినట్లు తెలుస్తోంది. మద్యం తాగి వాహనాలు నడపడం అంటే మిమ్మల్ని మీరు ప్రమాదంలోకి నెట్టుకోవడమే కాకుండా, ఎదుటివారి ప్రాణాలను కూడా బలిగొనడమే. ట్రాఫిక్ నిబంధనల విషయంలో ఎవరినీ ఉపేక్షించబోమని బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంవల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఎస్ఐ శ్రీకాంత్ ఆవేదన వ్యక్తంచేశారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తు.చ. తప్పకుండా పాటించాలని, లేనిపక్షంలో కఠినమైన జైలు శిక్షలు తప్పవని ఆయన ఈసందర్భంగా హెచ్చరించారు.

# పీపీసీ కేంద్రాలను సందర్శించిన డీసీపీ





**బచ్చన్నపేట, మే 14 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ఉన్న ఐకేపీ, పీఏసీఎస్ పీపీసీ కేంద్రాలను డీసీపీ రాజమహేంద్రనాయక్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, కూలీలు, ఐకేపీ నిర్వాహకులతో మాట్లాడి ధాన్యంకొనుగోలు, రవాణా, నిల్వ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులు ధాన్యం రవాణాకోసం ట్రాక్టర్లను వినియోగించుకోవాలని సూచించిన డీసీపీ రాజమహేంద్రనాయక్, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో పోలీస్‌శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీఇచ్చారు. కొనుగోలు కేంద్రాలవద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం మొండికుంటలోని శ్రీ మిత్ర రైస్ మిల్లును సందర్శించిన డీసీపీ మిల్ యజమానితో మాట్లాడి ధాన్యాన్ని త్వరితగతిన అన్‌లోడింగ్ చేయాలని ఆదేశించారు. రైతుల ట్రాక్టర్లు ఎక్కువసేపు నిలిచిపోకుండా 24గంటలపాటు నిరంతర అన్‌లోడింగ్ సౌకర్యం కల్పించాలని, ట్రాక్టర్లను ఆలస్యం చేయకుండా అనుమతించాలని సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డీసీపీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామ వార్త



# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోండి




**కొడకండ్ల, మే 14 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్య వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని కొడకండ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భానుప్రసాద్ ఆధ్వర్యంలో చాలాఘనంగా నిర్వహించారు. కొడకండ్ల గ్రామంలోని ప్రతివీధిలో బడిబాట ర్యాలీ నిర్వహించి కరపత్రాల ద్వారా స్కూల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకి విన్నవించారు. అంతకుముందు 2025-26 విద్యాసంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన పిల్లలకు పాఠశాలలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గ్రేస్ కేజీయారాణి, కొడకండ్ల గ్రామసర్పంచ్ మమతా సతీష్‌గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ భానుప్రసాద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెంట వెంటనే ధాన్యం మిల్లులకు తరలించాలి

**- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



**నర్మెట, మే 14 ప్రభాతవార్త :**
కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని కాంటాలువేసి వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పనిచేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. నర్మెట మండలకేంద్రంలో నిర్వహిస్తున్న జన గణన కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం మండలకేంద్రంతో పాటు ఐకెపిసెంటర్లను గురువారం పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. కొనుగోలు రవాణాలో జాప్యం చేయరాదని, రైతులను వేచిఉంచే ధోరణి అవలంబించరాదని మిల్లులలో అన్‌లోడింగ్ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని కేంద్రాలవద్ద రైతులకు వసతులు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపిడి మండల ప్రత్యేకఅధికారి నూరుద్దీన్, తహసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు, ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, నర్మెట సర్పంచి గోపగోనిశ్రీధర్ గౌడ్, ఎపిఎం ప్రమీల, ఆర్ఐ సింగారపు సాయిబాబా, ఏఈఓ కన్నయ్య, సుంకరి జగదీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**రఘునాథపల్లి, మే 14 ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం కావాలని, ప్రతీ అధికారి రోజుకు పదికేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. గురువారం రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం ఎర్రగట్టుతండా, మేకలగట్టు లలో ఏర్పాటుచేసిన ధాన్యంకొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ తేమశాతం రాగానే ఎలాంటి ఆలస్యంలేకుండా కొనుగోలు అవ్వాలని, ప్రతీకేంద్రంకు ఒక ట్రక్‌ని కేటాయించడం జరిగిందన్నారు. సరిపడా హమాలీలను పెట్టుకొని కొనుగోలు అయిన ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలన్నారు. ప్రతీసెంటర్ నిర్వాహకులు, ఏపీఎం, సీసీలు బాధ్యతాయుతంగా పనిచేసి ధాన్యంకొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. కొనుగోలు, రవాణా అంశాలలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిమీద కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# నీట్ నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అట్టర్ ప్లాప్

నర్సంపేట,మే 14,ప్రభాతవార్త

నీట్ నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అట్టర్ ప్లాప్ అయిందని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు.నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నీట్ యూజీ2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీపై నర్సంపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష లీకేజీని నిరసిస్తూ పెద్ద సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ జిల్లా



యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నీట్ యూజీ2026 నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్ అయిందని విమర్శించారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ వెంటనే కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్‌సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షా పత్రం లీకేజీతో దేశంలోని దాదాపు 23లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.లీకేజీ వ్యవహారంలో ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదని ఆరోపించారు.2ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ బొంత రంజిత్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పున్నం రాజు, గద్ద అఖిల్, కొమ్ము వినయ్, కాట అఖిల్, దేవోజు హేమంత్, మెరుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథపై పోక్సో కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి

నర్సంపేట,మే 14,ప్రభాతవార్త

బండి భగీరథపై పోక్సో కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు.గురువారం నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశం గణిపాక బిందు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ,ఏఐఎఫ్‌డీఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్‌లు మాట్లాడుతూ 17 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన హత్యాచార ఘటనలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్ పేరు వెలుగులోకి రావడం అత్యంత దిగ్భ్రాంతికరమని, ఆందోళనకరమని, మహిళల



భద్రత,బేటీ బచావో అంటూ నిత్యం ఉపన్యాసాలు ఇచ్చే బీజేపీ నాయకుల అసలు ముఖం మరోసారి బయటపడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక మైనర్ బాలిక జీవితాన్ని నాశనం చేసిన ఈ ఘటనపై ప్రభుత్వం,పోలీసులు అత్యంత వేగంగా స్పందించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయంలో కేసును బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తలు ప్రజల్లో తీవ్ర అనుమానాలకు దారితీస్తున్నాయని,సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి అయితే ఇప్పటికి అరెస్టులు,మీడియా ట్రయల్స్ జరిగేవని,కానీ అధికార పార్టీకి చెందిన నేత కుటుంబం కావడంతో చట్టం నిద్రపోతుందా అని ప్రశ్నించారు.మైనర్ బాలికపై జరిగిన ఈ దారుణ ఘటన కేవలం ఒక కుటుంబానికి సంబంధించినది కాదు అని ఇది సమాజంలోని ప్రతి మహిళ భద్రతకు సంబంధించిన ప్రశ్న అని, మహిళలపై, బాలికలపై నేరాలు పెరుగుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యల కంటే రాజకీయ పరిరక్షణకే ప్రాధాన్యం ఇస్తున్నాయని అన్నారు.ఈ ఘటనపై వెంటనే పోక్సో చట్టం కింద కఠిన కేసులు నమోదు చేయాలని,నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని,బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని,కేసు దర్యాప్తును హైకోర్టు పర్యవేక్షణలో నిర్వహించాలని,రాజకీయ ఒత్తిళ్లు, పోలీసు జోక్యాలను పూర్తిగా అడ్డుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో గజ్జి అరుణ, గణిపాక శారద, సింధు, అంజలి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం మరువలేనిది

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రో.మల్లం నవీన్

నర్సంపేట,మే 14,ప్రభాతవార్త

విద్యార్థుల తల్లిదండ్రుల,పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం మరువలేనిదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రో.మల్లం నవీన్ అన్నారు.గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో నాలుగవ రోజు కార్యక్రమాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో ఘనంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఆధ్వర్యంలో అధ్యాపకులు-విద్యార్థులు-తల్లిదండ్రుల సమావేశం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రారంభ ఉపన్యాసం చేసిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు,అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు నాణ్యమైన విద్య,విలువలతో కూడిన బోధన, ఉపాధి అవకాశాల దిశగా విద్యార్థులను




తీర్చిదిద్దుతున్నాయని వివరించారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కళాశాలలో చేపడుతున్న విద్యా,సాంస్కృతిక, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ తెలంగాణలోనే ఉత్తమ కళాశాలగా నర్సంపేట కళాశాలను నిలబెట్టానని, మీ అందరి సహకారంతోటే సాధ్యమైందని భవిష్యత్తులో ఇలాంటి సహకారాన్ని మీ నుంచి కోరుకుంటున్నాను అని ముగించారు. ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు బోటోనీ ల్యాబ్,జూలోజి ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, ఫిజిక్స్ ల్యాబ్ , కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్‌లను సందర్శించారు.వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ గత విద్యా సంవత్సరంలో కళాశాల సాధించిన అద్భుత విజయాలను,ఫలితాలను,పోటీ పరీక్షలలో విద్యార్థుల ప్రతిభను,కళాశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను, రాబోయే విద్యా సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యలను కూలంకషంగా వివరించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం కళాశాల నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున జి. సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, అధ్యాపకుల అంకితభావం మాకు ఎంతో ఆనందాన్ని ఇస్తూ,మా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కళాశాల చేస్తున్న కృషి ప్రశంసనీయం.ప్రభుత్వ కళాశాలలు కూడా ఉత్తమ ఫలితాలు సాధించగలవని ఈ కళాశాల నిరూపిస్తోంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అల్యుని కన్వీనర్ డాక్టర్ రాంబాబు,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## గిన్నిస్ బుక్ రికార్డుకై కర్రతో చేసిన పెన్ను కలం



నర్సంపేట,మే 14,ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ కేంద్రంలో గిన్నిస్ బుక్ రికార్డు కోసం అత్యంత పొడవైన కర్రతో చేసిన పెన్ను (కలం) వాహనంపై ఊరేగింపు చేశారు.నర్సంపేట పట్టణంలోని గురువారం సర్వాపురం ఇందిరమ్మ కాలనీ నివాసితులు విశ్వబ్రాహ్మణులు కొదురుపాక జగదీశ్వర్ హస్తకళ కారుడు 24 ఫీట్లు పొడవు మూడు ఫీట్లు అడ్డము టేకు కర్రతో మూడు లక్షల ఖర్చుతో పెన్ను కలమును గత మూడు నెలలుగా అపురూపమైన అందంగా చిత్రీకించి వాహనంపై ఊరేగింపుగా ప్రజలను ఆకర్షితులయ్యారు.

## హిందూ ధర్మ సమ్మేళనం కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం



నర్సంపేట,మే 14,ప్రభాతవారత

హిందూ ధర్మ సమ్మేళనం కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం గురువారం జరిగింది.నర్సంపేట పట్టణం యందు ద్వారక పేట రోడ్డు సమీపంలో ట్రస్మా భవనం కార్యాలయం యందు నర్సంపేట హిందూ ధర్మ సమ్మేళనం అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయగా గతంలో హిందూ ధర్మ సమ్మేళనం వేదిక వేడుకను ముగించుకున్న సందర్భంగా అందు లోటుపాటులు రాబోయే రోజులలో తరాల వారికి మనమంతా ఒకటే హిందువులం హిందూ బంధువులం అంటూ చేయు గొప్ప కార్యక్రమాలు తగు చర్యలు అందరి సలహాలు మేరకు విజయంగా సమావేశం ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోతే సమ్మిరెడ్డి శింగిరకొండ మాధవశంకర్, దార్ల రమాదేవి,పోలిపాక మురళి, మేడవరపు కమలాకర్ రావు, కంది గోపాల్ రెడ్డి,వేములపల్లి సుబ్బారావు, కూచన శ్రీనివాస్ రావు,చింతల కమలాకర్ రెడ్డి,బండారుపల్లి చెంచారావు,రమేష్,కల్వచర్ల సుధాకర్, చిలువేలు కొమ్మలు, రమేష్ ,శ్రీనివాస్, మల్లెల ప్రవీణ్, రామచంద్ర రెడ్డి,నల్ల భారతి, వెల్దండి స్వరూప, ముట్ల లావణ్య, ముసుకు నీరజ, శిరీష, మాధవి, విజయలక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట మే 14, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో బాడిబాటకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కందికృష్ణ చైతన్యరెడ్డి ఆవిష్కరించగా అనంతరం ఎంఇవో పాపమ్మ మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందిస్తున్నామన్నారు. డబ్బులు ఖర్చు చేసి ప్రైవేటుకు వెళ్లకుండా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాల్నారు. ఇందుకు తల్లిదండ్రులు సైతం అవగాహన పెంచుకొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. మన ఊరు మనబడిలాగా పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పోలెపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కొడుకుని వెంటనే అరెస్ట్ చేయాలి

**కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్**

**వెంటనే రాజీనామా చేయాలి**

**సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్**




భూపాలపల్లి టౌన్, మే 14, ప్రభాతవార్త:

భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై పోక్సో చట్టం కింద కేసు నమోదైనప్పటికీ ఇప్పటివరకు పోలీసులు అరెస్ట్ చేయకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోందని అన్నారు. సాధారణ ప్రజల విషయంలో వేగంగా స్పందించే పోలీస్ వ్యవస్థ, అధికార పార్టీ నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో మాత్రం నిరక్ష ర్యంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. రాజ్యాంగం ప్రకారం చట్టం అందరికీ సమానమని, అధికారంలో ఉన్నవారికోసం ప్రత్యేక నిబంధనలు ఉండవని తెలిపారు. బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై మరియు పోలీస్ శాఖపై ఉందన్నారు. పోక్సో వంటి తీవ్రమైన కేసుల్లో ఆలస్యం చేయడం వల్ల ప్రజల్లో చట్టంపై నమ్మకం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా మహిళలు, బాలికల రక్షణ విషయంలో ప్రభుత్వం ద్వంద్వ వైఖరి విడనాడాలని, వెంటనే బండి భగీరథను అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసు విషయంలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా పారదర్శకంగా విచారణ జరపాలని కోరారు. సిపిఐ పార్టీ ఎప్పటికీ బాధితుల పక్షాన నిలబడుతుందని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రవీణ్ తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ నాయకులు నేరెళ్ల జోసెఫ్, పోచంపల్లి మహేష్, గోలి లావణ్య, ఎండి సాబిర్, గోనెల తిరుపతి, ఐలీ శరత్, పల్లెల రజిత, పెద్దమంలో సంధ్య, వాసం రజిత, పోతుగంటి స్వప్న, మట్టి నాగమణి, మెంద్రపు సుభద్ర తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు..

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి

భూపాలపల్లి టౌన్, మే 14, ప్రభాతవార్త



భూపా లపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు గడ్డిగానిపల్లికి చెందిన జాడీ శంకరయ్య అనే రైతుకు చెందిన దుక్కిటేద్దు గురువారం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు జాడీ శంకరయ్య వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన తన ఎద్దుపై పడి బోరున విలపించాడు. బాధిత రైతు జాడి శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజువారి లాగానే గురువారం ఉదయం తనకున్న దుక్కిటేద్దులను మేతకోసం వరి కోసిన పొలాల్లోకి పంపానన్నాడు. ఈ క్రమంలో ఉదయం సుమారు 11 గంటల సమయంలో మేత కోసం వెళ్ళిన ఎద్ద జాడకు వెళ్లగా అక్కడ తెగిపడిన విద్యుత్ వైరు తాకి వాటిలో ఒక ఎద్దు మృతి మృతి చెందిందన్నారు. మృతి చెందిన ఎద్దు విలువ రూ.75 వేలు ఉంటుందన్నారు. వానాకాలం వస్తుంది. తాను తనకున్న రెండు ఎడ్లతో వ్యవసాయం చేసుకొని తన కుటుంబాన్ని పోషించుకునే వాడినన్నారు. ఇంతలోనే తన ఎద్దు చనిపోయిందని, తానెల వ్యవసాయం చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తనను ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు జాడి శంకరయ్య కోరారు.

## పది పరీక్షల్లో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

గణపురం, మే 14, ప్రభాత వార్త,



గణపురం మండలంలోని మైలారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివి పదవ తరగతి పరీక్షల్లో ర్యాంకు సాధించిన విద్యార్థులకు గురువారం నగదు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ భూక్య సమ్మయ్య నాయక్. మండల విద్యాశాఖ అధికారి ఎండి అఫ్రోజ్ అహ్మద్. హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మైలారం పాఠశాల పూర్వ విద్యార్థి సాఫ్ట్ వేర్ ఉద్యోగి దౌడు. వంశీ కృష్ణ విద్యార్థులకు నగదు పురస్కారం అందించారు. మొదటి ర్యాంకు సాధించిన కుడుముల. కిరణ్ కుమార్ కు ఐదు వేలు, రెండవ ర్యాంకు సాధించిన పూజారి. కీర్తన కు మూడు వేలు, మూడవ ర్యాంకు సాధించిన తాళ్ళపెల్లి పూజ కు రెండు వేలు. పి చరణ్ , డి. ప్రణీత్, జి. వంశీ ముగ్గురి కి మూడు వేల రూపాయల చొప్పున నగదు బహుమతి అందించారు. ,మాజీ జడ్పిటిసి రాజయ్య, ఏపీ చైర్మన్ కళావతి , పాఠశాల ఉపాధ్యాయులు జ్యోత్స్న, ఉదయిశ్రీ, రజిత, సాంబయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీ

మొగుళ్లపల్లి, మే 14, ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని విత్తన, ఎరువులు, పురుగు మందుల విక్రయ దుకాణాలను మండల వ్యవసాయాధికారి సురేందర్ రెడ్డి, ఎస్సై సురేష్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పత్తి విత్తనాల, ఎరువుల లభ్యత, నిల్వలు లైసెన్స్ వివరాలు, కొనుగోలు రశీదులు, అమ్మకపు వివరాలు, స్టాక్ రిజిస్టర్, ధరల పట్టికలు, తదితరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. డీలర్లు చట్టాలకు లోబడి విక్రయాలు జరపాలని లేదంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి, ఎస్సై సురేష్ పాల్గొన్నారు.



## విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులతో సమావేశం

మొగుళ్లపల్లి, మే 14, ప్రభాత వార్త:



ప్రభుత్వ ఆదేశానుసారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాలెడ్డి అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయపాలెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. ఎస్ఎస్సి 2026 ఫలితాలలో మండలములో, 540 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు 100!! ఉత్తీర్ణతను సాధించినందుకు విద్యార్థులను మరియు అందుకు కృషి చేసిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో కలిసి బడిబాట ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల నుండి ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులను మా పాఠశాలలో చేరాలని పాఠశాలలో అన్ని రకాల వసతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల విజయ, ఉప సర్పంచ్ హిమబిందు పాఠశాల చైర్మన్ శిరీష, ఉపాధ్యాయులు సురేందర్, అనిల్ కుమార్, కుమారస్వామి, ప్రవీణ్, రాజు, లలిత, రాజయ్య, శ్రీకళ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, సీఆర్పిలు శ్రీనివాస్, రాము, అటెండర్ మజార్, సులోచన, విద్యార్థులు పాల్గొన్నారు.

## హాకా రసాయన ఎరువుల సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

చిట్యాల, మే 14 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో నీ ఏలేటి రామయ్య పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాకా రసాయన ఎరువుల సెంటర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వ్యాపారాలు ఏర్పాటు చేయడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, ప్రజలకు అవసరమైన సేవలు గ్రామంలోనే అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. స్వయం ఉపాధి వైపు యువత ముందుకు రావాలని, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతనంగా వ్యాపారం ప్రారంభించిన నిర్వాహకులు విజయవంతంగా ఎదగాలని, వ్యాపారం మరింత విస్తరించాలని ఆకాంక్షి ంచారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం షాపు యజమాని మర్రి వెంకటేష్ ను శాలువాలతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు గుట్ల తిరుపతి, సర్పంచ్ కొడారి అశోక్, మాజీ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, రైతులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదాంను పరిశీలించిన ఎస్సై

మొగుళ్లపల్లి, మే 14, ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంను గురువారం ఎస్సై సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సిరియల్ నెంబర్ ప్రకారం మక్కలను అన్లోడ్ చేయాలన్నారు.

## కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

మల్హర్ రావు, మే 14, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుతోపాటు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఏదైనా సాధించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు కీలకమని అలాంటి దశలో విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల అభివృద్ధి గురించి, విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. మెరుగైన ఫలితాలు సాధిస్తున్న తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల పెంపు కోసం కృషి చేయాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సూపర్ న్యూమరీ ద్వారా కారుణ్య నియామకాలు చేపట్టాలి

**మహబూబాబాద్ టౌన్,మే14,ప్రభాతవార్త:**

ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తు మరణించిన వారికి సూపర్ న్యూమరీ ద్వారా కారుణ్య నియామకాలు చేపట్టాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ కోరారు. ఇటీవల మాలోతు మంగయ్య గార్ల మండలంలో విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మరణించడంతో వారి కుమారుడు మాలోతు అరుణ్‌కుమార్‌కు ప్రభుత్వ అనుమతితో సూపర్ సూపర్ న్యూమరీ పోస్టును మంజూరు చేసి కారుణ్య నియామక పథకం ద్వారా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంను



ఇవ్వాలని కోరుతూ ఈ.అనురాధకు ధరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి ఆధారం అయిన కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న ఉద్యోగుల కుటుంబాలకు జాప్యం చేయకుండా అర్హత కలిగిన ఉద్యోగాలను ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ ఉపేందర్, మల్లికార్జునరావు, యాకుబ్, సంతు, రామనాదం, నాగరాజు, బాలాజీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష నిర్వహిస్తున్న ఎన్.టి.ఏను రద్దు చేయాలి

**మరిపెడ,మే14,ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నీట్ పరీక్షలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని వరుస పేపర్ లీకేజిలకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను తక్షణమే రద్దు చేయాలని మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జర్పుల విజయ్‌నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజి కారణంగా రాత్రింబవళ్లు కష్టపడి చదివిన 22లక్షల విద్యార్థుల శ్రమ వృధా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షను పారదర్శకంగా నిర్వహించడంలో ఎన్‌టిఏ పూర్తిగా విఫలమైందన్నారు. నీట్ పేపర్ లీకేజిపై తక్షణమే సమగ్ర న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేపర్ లీకేజి కారణంగా నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, ఎన్‌టిఏను రద్దు చేసి ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## తానంచర్లలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

**మరిపెడ,మే14,ప్రభాతవార్త:**




ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తానంచర్లలో జెడ్పిహెచ్ఎస్, పిఎం శ్రీ ఎంపిపిఎస్ పాఠశాలలు సంయుక్తంగా గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో అనితాదేవి మాట్లాడుతూ పదోవ తరగతి పూర్తి చేసి బయటకు వెళ్లే విద్యార్థుల కంటే కొత్తగా ప్రవేశాలు పొందే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడే బడిబాట కార్యక్రమం విజయవంతమైందని భావించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ఏపీసీ సభ్యులు, స్వయం సహాయక సంఘాల సహకారం అవసరమని పెర్కొన్నారు. అనంతరం పదోవ తరగతిలో పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచిన ధరావత్ సంజన, చంటి, జ్యోతిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము అశోక్, పుష్పమ్మ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ డిస్పెన్సెర్ బహుకరణ

**గార్ల,మే14,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పిడిగా పనిచేసి జనవరి నెలలో అకాల మరణం పొందిన మాలోతు మంగయ్య జ్ఞాపకార్థంగా ఆయన బార్య అచ్చమ్మ, కుమారుడు అరుణ్‌కుమార్‌లు పాఠశాలకు రూ.10 వేల విలువ చేసే వాటర్ డిస్పెన్సెర్ బహుకరించారు. గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దేవులపల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుందర్ కుమార్, బాల్య, ఎడ్ల అప్పయ్య, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో టీబీ ముక్త్‌భారత్ అభియాన్

**బయ్యారం,మే14,ప్రభాతవార్త:**



టీబీ ముక్త్‌భారత్ అభియాన్ శిభిరాన్ని సద్వినియోగం చేసుకొని టీబీ వ్యాది బారిన పడకుండా జాగ్రత్త పడాలని బయ్యారం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. గురువారం గ్రామంలో టీబీ ముక్త్‌భారత్ వంద రోజుల ప్రణాళికలో భాగంగా వైద్య శిభిరాన్ని సర్పంచ్ వనితమంగిలాల్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాది పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ వ్యాదికి ఉచితంగా ఎక్స్‌రే, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15రోజులు దాటి దగ్గురావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి రావడం, చెమటలు పట్టడం, గొంతుబాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు ఉంటాయన్నారు. వైద్య శిబిరంలో మొత్తం 300మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇంకా ఎవరికైనా వ్యాది నిర్ధారణ కాబడినట్లు గుర్తించబడితే వారికి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. బీటీవ్యాదిని నివారించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తొట్టి కృష్ణ, హెచ్‌ఈవో కృష్ణ, పల్లెదావకాన వైద్యులు అర్జిత్‌నాయక్, అశోక్, సెక్రటరీ, సూపర్‌వైజర్ జయరాం, రామారావు, విజేందర్, భాగ్య, వనిత, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

**బయ్యారం,మే14,ప్రభాతవార్త:**



మండలంలోని కొత్తపేట మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత మండల వ్యవసాయ అధికారి కే.రాజుతో కలసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నిల్వ పాయింట్లకు త్వరితగతిన మొక్కజొన్న తరలింపుకు జిల్లా కలెక్టర్ ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో, కొనుగోలు కేంద్రం ఇంచార్జ్‌తో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రస్తుతం కొత్తపేట కేంద్రంలో సుమారు 16వేల బస్తాల మొక్కజొన్న లిఫ్టింగ్‌కు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రైతులకు త్వరితగతిన లిఫ్టింగ్ చేపడుతామని హామి ఇచ్చారు. అదనపు స్థలం అవసరంపై జిల్లా అధనపు కలెక్టర్ సహా ఇతర జిల్లా అధికారులతో మాట్లాడి అదనపు స్థలం కేటాయించాలని కోరారు. సంబందిత అధికారులతో సమన్వయం చేసి వచ్చే మూడు, నాలుగు రోజుల్లో పూర్తిస్థాయిలో లిఫ్టింగ్ నిర్వహిస్తామని రైతులకు భరోసా కల్పించారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా

**మహబూబాబాద్ రూరల్,మే14,ప్రభాతవార్త:**

జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వహకుల కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళాను ఈ నెల 16న కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు ఫుడ్ సేఫ్టి అధికారి ధర్మేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగే మేళాను వ్యాపార నిర్వహకులు సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్‌లు, రిజిస్ట్రేషన్లు పొందాలని, రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9000284353 నెంబరును సంప్రదించాలన్నారు.

## సింగారంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

**బయ్యారం,మే14,ప్రభాతవార్త:**




బయ్యారం మండలం సింగారం పంచాయతీలో ఎంపియుపిఎస్ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లందరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గుగులోతు స్వరూప, గోపాల్‌నాయక్, మహేష్‌నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ,మే14,ప్రభాతవార్త:**



ఉపాధిహామి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నేతావత్, పర్కజాల తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ కొండయ్య అన్నారు. గురువారం మండలంలోని బోసికుంట వద్ద ఉపాధి హామి పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి పథకం గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సమాచార హక్కుచట్టం జిల్లా సెక్రటరీ అనుముల సూర్యప్రకాశ్ సర్పంచ్ బానోత్ కొండయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, ఉపాధిహామి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో అంతర్గత మట్టిరోడ్ల పనులు ప్రారంభం

**బయ్యారం,మే14,ప్రభాతవార్త:**



గ్రామాభివృద్ధి ధ్యేయంగా కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ఎన్నికైన నాటి నుండి గ్రామ సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం గ్రామంలోని 1, 2, 8, 10వార్డుల్లో నడువడానికి వీలు లేకుండా ఉన్న గ్రామ అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం మట్టిరోడ్డు పనులను సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరభద్రరావు, రామ్మూర్తి, రాంబాబు, శ్రీను, సాల్కు, శ్రీనివాసరావు, దుర్గారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ జిల్లా ఎస్పీ డా" శబరిష్

*నెల్లికుదురు మే 14 ప్రభాతవార్త :*

మండలంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సకాలంలో అందేలా కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు గురువారం మండల పరిధిలోని ఆలేరు, లాస్య తండా, మునిగలవీడు గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, జిల్లా ఎస్పీ డా. శబరీష్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వలు, తేమ శాతం పరీక్షలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ధాన్యం తరలింపు ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారుజిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ధాన్యం రవాణా సమయంలో ఎలాంటి అక్రమాలు, మధ్యవర్తుల జోక్యం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు,అనంతరం అధికారులు కొనుగోలు కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మరియన్న, తహసిల్దార్ చందా నరేష్, డిసిఒ వెంకటేశ్వర్లు, డి సి ఎస్ ఓ రమేష్, డి ఎం సి ఎస్ నరసింహారావు, ఎస్సై చిర్ర రమేష్ బాబు, సర్పంచ్ బొల్లికొండ చైతన్య, ఏపీఎం నరేంద్ర కుమార్, ఏఈఓ ప్రతిభ, సీసీలు, పిఎసిఎస్, ఐకెపి ప్రతినిధులు రైతులు ఉన్నారు



# ప్రధాని మోదీ విధానాలు దేశానికి ప్రమాదకరం

### మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్

*నరసింహుల పేట మే 14 ప్రభాతవార్త*

ప్రధాని మోదీ అవలంబిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ అన్నారు. గురువారం నర్సింహులపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్ల తొలగింపు, ఎన్నికల కమిషన్ విధానం, ప్రలోభాలు తదితర అంశాలు బీజేపీ గెలుపు వెనక దాగి ఉన్నాయన్నారు. దేశంలో ధరలు పెరుగుతుండగా, ఇతర సమస్యలను పరిష్కరించకుండా ప్రతీ సమస్యకు కర్మ ఫలమే పరిష్కారమనే వాదనను బీజేపీకి తెరపైకి తీసుకొస్తోందని తెలిపారు. సమస్యలను పరిష్కరించకుండా హిందుత్వ నినాదంతో ప్రజల మధ్య విభజన రేఖ తీసుకురావడం ద్వారా లబ్ధి పొందాలనే లక్ష్యం దాగి ఉందని చెప్పారు..కేంద్రంలోని బీజేపీ సర్కార్ తన అసమర్థతతో దేశవ్యాప్తంగా



లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందన్నారు.డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అభివృద్ధి చేయడం కాదు.. పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోయడమేనాఖి అని ధ్వజమెత్తారు.నీట్ఖి ప్రశ్న పత్రాల లీకేజీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పరీక్షకు 42 గంటల ముందు పేపర్లు బయటకు రావడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది మన రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థులు ఈ కుంభకోణం వల్ల రోడ్డున పడ్డారని అవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మాత్రం ఏమీ ఎరుగనట్లు నాటకమాడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కార్పొరేట్ కు దీటుగా సర్కారు బడులు

## ఉచితంగా ఇంగ్లీష్ మీడియం విద్య

### ఇనుగుర్తిలో ఉత్సాహంగా బడిబాట

### పాల్గొన్న ఎంఈవో రూపారాణి, హెచ్ఎం వీరన్న

*ఇనుగుర్తి, మే 14, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అత్యుత్తమ, నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో రూపారాణి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వీరన్న నాయక్ స్పష్టం చేశారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ఇనుగుర్తి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్ పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో రూపారాణి మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకు ఏమాత్రం తీసిపోని విధంగా సర్కారు బడుల్లో ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్యాబోధన అందిస్తున్నామన్నారు. సకల సదుపాయాలతో పాటు విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. ఎంతో అనుభవం, ఉన్నత విద్యా అర్హతలు కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతోందని, కావున గ్రామస్తులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా పేరెంట్‌టీచర్ మీటింగ్ నిర్వహించారు. పాఠశాలల అభివృద్ధి, వసతుల కల్పన, అడ్మిషన్ల నమోదు తదితర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ బడిబాట కార్యక్రమంలో పీడీ తాళ్ల ప్రణయ్, ఉపాధ్యాయ బృందం అమ్మ యాకయ్య, వైడూర్యం, బేగం, యాకయ్య, స్వప్న, నిర్మల, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ చిన్నారులకు మాజీ ఎంపీ కవిత పట్టు వస్త్రాల కానుక

*ఇనుగుర్తి, మే 14, ప్రభాతవార్త:*

లక్ష్మీ మ్మపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల యాకయ్య, రాజేశ్వరి దంపతుల కుమారుల పంచకట్టు కార్యక్రమం అత్యంత వైభవంగా నెల్లికుదురు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ శుభకార్యానికి మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత పట్టు వస్త్రాలను కానుకగా పంపగా, పార్టీ శ్రేణులు వాటిని చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు మెంబర్ బాణాల నిర్మల, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ వార్డు మెంబర్ చిర్రగోని కిరణ్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వీరితో పాటు స్థానిక నాయకులు బాణాల యాకయ్య, దాసరి రాజు, తేజావత్ రమేష్, పి.యాకయ్య, కే.చంద్ర రెడ్డి, పి.రాజు, జి.శ్రీధర్, అనిల్, బి.ప్రశాంత్, పి.శ్యామ్, జి.శ్రీను, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు హాజరయ్యారు.






# తక్కల్లపహాడ్ జానపద బృందానికి రాష్ట్రస్థాయి గుర్తింపు

*దామెర, మే 14,ప్రభాత వార్త*

హనుమకొండ జిల్లా దామెర మండలంలోని తక్కల్లపహాడ్ గ్రామానికి చెందిన రాజబోయిన సంధ్యారాణి వారి జానపద కళాబృందం రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటింది. ఈ నెల 9వ తేదీన కాకతీయ యూనివర్సిటీ లో"చేతన కళా వేదిక" ఆధ్వర్యంలో నిర్వహించిన"కాకతీయ కలల జాతర" కార్యక్రమంలో పాల్గొని మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. సాంప్రదాయ జానపద గీతం" మేకలు బోయే దారిలోన ఈరన్న నూకలు ఎండబోసినాను ఈరన్న.. నూకలు తిని మేకలు చస్తే ఈరన్న మరి లోకానిందా మనకే వచ్చే ఈరన్న.." అనే స్వచ్ఛమైన జానపద గీతాన్ని ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. మొత్తం 25 జానపద బృందాలు పాల్గొన్న ఈ పోటీల్లో తక్కల్లపహాడ్ గ్రామానికి చెందిన రాజబోయిన సంధ్యారాణి బృందమే మొదటి స్థానం దక్కించుకోవడం విశేషం. విజేత బృందానికి రూ.20,000 నగదు బహుమతితో పాటు కాకతీయ తోరణం, రాణి రుద్రమదేవి ప్రతిమతో కూడిన మెమెంటోను అందజేశారు. ఈ బహుమతులను తెలంగాణ పంచాయతీరాజ్ తదితర శాఖల మంత్రి ధనసరి సీతక్క, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ బృందంలో దాడి సారక్క, దాడి ఐలక్క, రజిత, కేతనబోయిన శైలజ తదితరులు సభ్యులుగా ఉన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఆకుల నాగేశ్వరరావు, జూపాక శివ మరియు మిత్రబృందానికి సంధ్యారాణి బృంద సభ్యులు, వారి గురువు కే. ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ జానపద కళలకు ఈ విజయం మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# చీలిక సంఘాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**మే 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

బుధవారం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రీజినల్ కమిటీ సమావేశం సుందరయ్య భవన్ హన్మకొండ లో జరిగింది. రీజినల్ అధ్యక్షులు తాళ్లపల్లి ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సమ్మె తర్వాత ఆర్టీసీలోని పరిణామాలు స్థానిక సమస్యలు. డిపోల వారిగా చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ . రామ్ చందర్ మాట్లాడుతూ. "చీలిక సంఘాల "పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. గత అనుభవాలను స్మరించుకుంటూ సంఘాల పట్ల అప్రమత్తంగా ఉండాలని. యాజమాన్యం దగ్గర ప్రభుత్వం దగ్గర సబ్జెక్టు లేని సంఘాలు. సోషల్ మీడియా ద్వారా కార్మికులను ఆందోళన గురి చేస్తూ. వారి మధ్య సైక్యత లేక ఐక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న తీరు గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రీజన్ కార్యదర్శి ఉపేంద్ర చారి మాట్లాడుతూ విలీన ప్రక్రియ లో లోతుపాట్లు అధ్యయనం చేసి వచ్చిన ఏపీ లో కార్మికుల సమస్యలు మన రాష్ట్రంలో జరగకుండా తెలంగాణ రాష్ట్రంలో జరగకుండా విలీన ప్రక్రియ పూర్తిచేయాలని స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బి బాబురావు. శంకర్. రవి. సతీష్. సంపత్. మహేందర్, జి వై గిరి, ఓదేలు, అశోక్, రంగయ్య, ఓరుగంటి కొమ్మాలు పాష. పాల్గొన్నారు



## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి అతని చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేసి చేదోడుగా నిలిచారు. కొత్తగూడ మండలం కార్లాయి



గ్రామానికి చెందిన మేడ సుధాకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కాగా గూడూరు హైస్కూల్ 200102 ఎస్ ఎస్ సి బ్యాచ్ కు చెందిన అతని స్నేహితులు తమవంతుగా సుధాకర్ కుటుంబాన్ని ఆదుకున్నారు. చికిత్స పొందుతున్న సమయంలో రూ. 40 వేలు అందజేసిన మిత్రులు సుధాకర్ మృతి చెందిన తర్వాత గురువారం గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు మరో రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలోగుర్రపు యాకాంబ్రం, పెసరి శివ, మేరెడ్డి సురేందర్, బెజ్జం కరుణాకర్, జక్కోజు రాజేందర్,కోలా శ్రీనివాస్, కామగాని నవీన్, హరికృష్ణ, నాగరాజు, యాకుబ్ పాషా, బీరయ్య, హుస్సేన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*కేసముద్రం మే 14 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు యువజన సంఘాలు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం అర్పణపెల్లిలో బడిబాట పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేం మాట్లాడుతూ బడిబాట ద్వారా ప్రభుత్వ పాఠశాలలో నూరు శాతం



విద్యార్థుల నమోదు సాధించడం లక్ష్యమని, ప్రభుత్వ పాఠశాలలలో ప్రతిభగల అర్హులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు కిడ్స్ రాగిజావ బ్రేక్ఫాస్ట్ నోట్ బుక్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలో అన్ని మండలాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజాప్రతినిధులు గ్రామస్తులకు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకుండా ఉండడానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆర్టిఏ నెంబర్ రావుల మురళి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ బండారు దయాకర్, కాంప్లెక్స్ హెచ్ఎంలు కాట్రగడ్డ చంద్రశేఖర్ వాసిరెడ్డి రాజశేఖర్ ఉపాధ్యాయులు తుమికి వినోద్ రాజు నెహ్రూ సంపత్ బోల్ల సురేష్ రవీందర్ నాగయ్య ప్రవీణ్ మహేష్ సిఆర్పి మురళి పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మృతికి నివాళి

**కాజీపేట్ మండల్ మే14(ప్రభాతవార్త)**

టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ యాకోబ్ (సోనీ భాయ్)మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా.రాఘవ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతదేహానికి,నివాళులర్పించారు.రాజకీయాలు వేరు అయినప్పటికీ ప్రజాసేవలో అందరూ ఒక్కటేనని పేర్కొన్నారు.మహమ్మద్ యాకోబ్ ప్రజలతో ఎంతో సన్నిహితంగా మెలిగి, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకుడని గుర్తుచేశారు. ఆయన మృతి రాజకీయ రంగానికి తీరని లోటని అన్నారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన జంగా.రాఘవ రెడ్డి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బండి సాయి భగీరథ్ ని వెంటనే అరెస్ట్ చేయాలి

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి**

**సిపిఎం నాయకులు బొట్ల చక్రపాణి డిమాండ్**

**మే 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ మైనర్ బాలిక పైన లైంగిక దాడికి పాల్పడినందుకు ఫోక్సో కేసు నమోదై వారం రోజులు గడుస్తున్న నిందితున్ని నేటికి అరెస్టు చేయకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందని తక్షణమే సాయి భగీరథ్ ని అరెస్టు చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ సెంటర్ లో సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాయి భగరథ్ ని అరెస్టు చేయాలని బండి సంజయ్ ని మంత్రి



పదవి నుండి భర్తల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలిక పైన మద్యం తాగించి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో తన తల్లి ఫిర్యాదు చేస్తే కేసు పెట్టకుండా కాలయాపన చేయడం, రాజీ కుదిరించే ప్రయత్నించడం, చివరికి ఫోక్సో కేసు నమోదు చేసి వారం నడుస్తున్న నేటికీ అరెస్టు చేయకపోవడం చాలా అన్యాయమని వారు అన్నారు. ఈ కేసు నుండి భగీరథ్ ను కాపాడడానికి సిట్ ఏర్పాటు చేశారని ఆయన మండిపడ్డారు. ఈ కేసును బండి సంజయ్ కేంద్ర హోమ్ సహాయ మంత్రిగా ఉండి ప్రభావితం చేస్తున్నందున తక్షణమే మంత్రి పదవి నుండి భర్తరాఫ్ చేయాలని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మొత్తం కేసులు చూస్తే పేదవాడికి ఒక రకంగా ధనిక రాజకీయ పలుకుబడి ఉన్నవారికి మరోరకంగా చట్టం వర్తిస్తున్నట్లుగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బండి సాయి భగీరథ్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూర్పు రాణి, సీతారాం, నాయకులు నారాయణగిరి వీరన్న, కే శంకర్రావు, పి నిర్మల, సంపత్ కుమార్, మండవ వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్, సిపిఎం నాయకులు రమాదేవి, నోముల కిషోర్, గూడపాక రాజేందర్, ఆలకుంట మల్లయ్య, ఎం సంతోష్, ఉప్పలయ్య, ఉష తదితరులు పాల్గొన్నారు

## ఎల్కతుర్తి లో దారుణ హత్య

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: మే 14 ( ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో దారుణ హత్య చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న తాడికళ్ళు మండువాలో గొడిశాల విజయ్ కళ్యాణ్ అనే వ్యక్తి పై అఖిల్ అనే వ్యక్తి కత్తితో దాడి చేయడం స్థానికంగా కలకలం రేపింది. దాడిలో విజయ్ కి తీవ్ర రక్తస్రావం కాగా గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడ్డ విజయ్ కళ్యాణ్ ను 108 లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ విజయ్ కళ్యాణ్ మృతి చెందాడు. వివాహేతర సంబంధమే హత్యకు కారణమని ప్రాథమికంగా నిర్ధారించినట్లు కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కత్తితో దాడి చేసిన నిందితుడు అఖిల్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. విజయ్ కళ్యాణ్, అఖిల్ ఇద్దరీ ఇండ్లు ఎల్కతుర్తిలో పక్కపక్కనే ఉన్నాయని, ఇద్దరి వ్యక్తుల కుటుంబాల మధ్య గత వారం పది రోజులుగా వివాహేతర సంబంధం విషయమై గొడవలు జరుగుతున్నాయని తెలిసిందన్నారు. ఈ క్రమంలో తాడికళ్ళు మండువాలో విజయ్ కళ్యాణ్ పై అఖిల్ కత్తితో దాడి చేసి పరారయ్యాడని తెలిపారు. నిందితున్ని త్వరగా పట్టుకొని శిక్షపడేటట్లు చేస్తామని, ఎవరికైనా ఇలాంటి సమస్యలు ఉన్నప్పుడు పోలీసుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని సూచించారు.




## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వినతి

*కేసముద్రం, మే 14, ప్రభాతవార్త*

కేసముద్రం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏసల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రెండు పడకల ఇళ్ల కోసం రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసారు. సమాజంలో జరిగే మంచి



చెడులను ప్రజలకు చేరవేస్తూ అనునిత్యం పని చేస్తున్న విలేకరులకు సొంత ఇళ్లు లేవని, ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు పడకల ఇళ్ల పథకంలో విలేకరులకు కూడా అవకాశం కల్పించాలని కోరగాఎంపీ నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వాల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి అర్హులైన ప్రతి విలేకరికి ఇల్లు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఎంపీ స్పందనపై విలేకరులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు గంధసిరి యాకన్న, చాగంటి శ్రీనివాస్ విక్రమ్ మహేందర్ ఉమేష్ జున్ను శ్రీనివాస్ సతీష్ పాల్గొన్నారు.

## గూడూరులో బడిబాట ర్యాలీ

*గూడూరు, మే 14, ప్రభాతవార్త*

గూడూరులో గురువారం జయశంకర్ బడిబాట ర్యాలీ నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు మండల




విద్యాధికారి సుజాత ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ విద్యార్థులను చేర్పించడానికి తల్లిదండ్రులు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందన్నారు. ఈ ర్యాలీలో ఎస్సై గిరిధర్ రెడ్డి, హెచ్ఎం లు సత్యనారాయణ, రాముడులతో పాటు హరి శంకర్, శ్రీనివాస్, సంధ్యారాణి, యాకలక్ష్మి ్మ, సులోచన, జయశ్రీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతుడి భౌతిక దేహానికి నివాళులు

**కాజీపేట్ మండల్ మే14(ప్రభాతవార్త)**

వర్ధన్నపేట నియోజకవర్గంలోని కాజీపేట మండల్ 45 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇల్లందుల సంతోష్ పెద్దనాయన ఇల్లందుల కొమురయ్య అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర ఓ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తొట్ల రాజు యాదవ్,44 డివిజన్ కాంటెస్ట్ కార్పొటర్,రాజారావు.స్వామి ఈ కార్యక్రమంలో,నన్నబోయిన.యాదగిరి, కిష్టంరాజ్,వినయ్,రాజు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

## -జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్



**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటిలు 76, ఆగ్రోస్ రైతు కేంద్రాలు 77, హాక 14, ఓడిఎంఎస్ 10, ప్రైవేట్ రిటైల్స్ షాపులు 530తో కలిపి మొత్తం 677షాపుల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 4,53,475 ఎకరాలలో ప్యాడి, కాటన్, మిర్చి, మొక్కజొన్న పంటలు ఉన్నాయని వర్షాకాలం 2026 సీజన్‌కు సంబందించి యూరియా 36026.4, డిఏపి 6092.4, ఎంఓపి 1282.6, ఎస్ఎస్పి 851.07, ఎన్‌పికే 24776.2 రైతులకు అందించడం కోసం జిల్లా యంత్రాంగం ప్రణాళికలు చేస్దిం చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇతర పంటల వైపు మొగ్గుచూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక యూరియా వాడితే నేల సారవంతం పోతుందని తద్వారా రైతులకు నష్టమని అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకు సాగాలన్నారు.

**-జిల్లా ఎస్పి శబరీష్ మాట్లాడుతూ**

జిల్లాలో కల్తీ ఎరువులు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకొని పిడియాక్టు నమోదు చేస్తామని ప్రతి ఒక్కరు నాణ్యమైన ప్రభుత్వం గుర్తించిన విత్తనాలు ఎరువులు మాత్రమే విక్రయించాలని సూచించారు. నకిలీ ఎరువులు విత్తనాల నివారణ నిమిత్తం జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామని ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో ఈ కమిటీ విస్తృతంగా తనిఖీలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల సమాచారం ఉంటే ఇన్‌స్పెక్టర్ హతిరాం 8712656920నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఏవోలు జావేద్, ఛాయారాజ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎరువులు, విత్తనాల వాడకం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల అధికారులు, సీడ్స్, ఫర్టిలైజర్ షాపుల యాజమాన్యం, డీలర్లు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే నిర్వహించి త్వరితగతిన నివేదికలు సమర్పించాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు బల్క్ ల్యాండ్ సమస్యల పరిష్కారానికి సమగ్ర సర్వే నిర్వహించి త్వరితగతిన నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి రెవెన్యూ, సర్వే, అటవీ తదితర శాఖల అధికారులతో బల్క్ ల్యాండ్ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న అర్హులైన రైతులకు పట్టాలు మంజూరు చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు.అర్హులకు పట్టాలు అందించడం ద్వారా వారికి భూ హక్కులు లభించి, సామాజిక మరియు ఆర్థిక భద్రత పెరుగుతుందని తెలిపారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, భూములపై సమగ్ర సర్వే చేపట్టి, అర్హుల వివరాలను ఖచ్చితంగా గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పారదర్శకంగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, డిఎఫ్ఓ అప్పలకొండ, భూపాలపల్లి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# 25లోపు ఓపెన్ యూనివర్సిటీ ఓల్డ్‌బ్యాచ్ విద్యార్థుల పరీక్షఫీజు గడువు

**ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :**

డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ బి.ఎ, బికాం, బిఎస్సీ డిగ్రీ (ఓల్డ్) బ్యాచ్ విద్యార్థుల పరీక్ష ఫీజు ఈనెల25లోపు చెల్లించాలని విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016-17 విద్యా సంవత్సరంలో చేరిన (ఇయర్‌వైస్) విద్యార్థుల బ్యాక్ లాగ్‌పేపర్స్ ఉన్నవారు, 2016 కన్నా ముందు ఓపెన్ యూనివర్సిటీలో చేరిన విద్యార్థులు బ్యాక్‌లాగ్ పేపర్స్ ఉన్నవారు రీ-అడ్మీషన్ తీసుకుని పరీక్షఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో యుజీ (ఇయర్‌వైస్) లాగిన్ అయి రిజిస్ట్రేషన్ చేసుకొని పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకోసం స్టడీ సెంటర్లలో సంప్రదించాలన్నారు.

# కేయూలో సీటీఆర్-ఎల్ఎస్‌పీఎడి ప్రారంభం

**ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :**



విద్యా వారోత్సవాల సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో "సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్ లైఫ్ సైన్సెస్, ఫార్మాస్యూటికల్స్ అండ్ అల్లైడ్ డిసిప్లిన్స్" (సీటీఆర్-ఎల్ఎస్‌పీఎడి) ను ప్రారంభించారు. ఈ కేంద్రానికి డైరెక్టర్‌గా ఫార్మసీ విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్. ప్రసాద్‌ను, అదనపు డైరెక్టర్‌గా డాక్టర్ టి.శాస్త్రిని ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ, వైస్‌చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారీచేశారు. నియామక ఉత్తర్వులను సంబంధిత అధ్యాపకులు స్వీకరించారు. కేంద్రం ప్రారంభాన్ని విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు హర్షంవ్యక్తం చేస్తూ, ఆచార్య ఎన్.ప్రసాద్ డాక్టర్ టి. శాస్త్రికి అభినందనలు తెలిపారు.

# పీడీఎస్‌యు ఆధ్వర్యంలో బండి భగీరథ్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :**

పి.డి.ఎస్.యుఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు గురువారం బండి భగీరథ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ పి.అనూష, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బోయినపల్లి అజయ్ మాట్లాడుతూ మైనర్ బాలికను మానసికంగా బెదిరించి, అత్యాచారానికి పాల్పడి పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ లో ఫోక్సో కేసు నమోదైన బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మైనర్‌బాలిక కుటుంబంపై బండి భగీరథ్ కుట్రపూరితంగా పెట్టిన అక్రమకేసును వెంటనే కొట్టివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యు.ఇతర విద్యార్థి, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి.బాలకృష్ణ, జిల్లా నాయకులు హర్షిత, లోకేష్, దామోదర్, నాగరాజు, గణేష్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.




# మొక్కజొన్న రైతులకు ఇబ్బందుల్లేకుండా పకడ్బందీ చర్యలు

## -జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్

**మహబూబాబాద్ టౌన్,మే14,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలో మొక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 25మక్కల కొనుగోలు కేంద్రాలకు 25మంది జిల్లాస్థాయి అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో కొనుగోలు జరుగాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 59.202 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తరలించామని, పోలీస్, రవాణా శాఖ అధికారుల సమన్వయంతో గోదాంలలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి మక్కలను షిఫ్ట్ చేయడం జరుగుతుందన్నారు. వరి దాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల నిర్వహణపై ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్డివో ప్రాజెక్టు అధికారి మధుసూదనరాజు, జెడ్పిసీఈవో పురుషోత్తం, ఆర్డివో కృష్ణవేణి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన

**ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :**



విద్యావారోత్సవాల సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల కోసం "మానసిక ఆరోగ్యం"పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో సైకాలజీ విభాగాధిపతి, అధ్యాపకులు డా.సంపత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# హక్కుల గొంతుక బుర్ర రాములు సర్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 14 ప్రభాతవార్త :**

మానవ హక్కులనేత, ఉద్యమల బాటసారి, పీడీత వర్గాలగొంతుక ప్రొఫెసర్ బుర్ర రాములు సర్ 15వ వర్ధంతి సందర్భంగా డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కాకతీయ యూనివర్సిటీ ప్రధాన గ్రంథాలయం ముందు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగొని శ్రావణ్ మాట్లాడుతూ కొవ్వొత్తి ఏ మాదిరిగా తాను కరుగుతూ చీకటిని చీల్చుతూ వెలుతురును పంచుతుందో ప్రొఫెసర్ బుర్ర రాములు సార్ కూడా తరగతి గదిలో పాఠాలు చెబుతూనే మరోపక్క పీడిత ప్రజల హక్కులకోసం, తన ఆరోగ్యం క్షీణిస్తున్నా పట్టు వదలకుండా అణగారిన వర్గాల గొంతుకై నిలబడ్డ గొప్ప మానవతావాది ప్రొఫెసర్ బుర్ర రాములు సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో డీఎస్ఎ యూనివర్సిటీ నాయకులు సురేష్, సతీష్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## అన్నాన్ పల్లి లో పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మల్హర్ రావు, మే 14, ప్రభాతవార్త



మండలంలోని అన్నాన్ పల్లి గ్రామంలో గురువారం మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధుకర్ పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. గ్రామంలోని ఆకునూరి పవన్ కళ్యాణ్ కీర్తన వివాహం ఇటీవల జరుగగా నూతన వధూవరులను ఆశీర్వదించారు మరియు ముత్యాల యమున విష్ణువర్ధన్ యాదవ్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా బానోతు రజిత రామ్ లాల్ పుత్రిక వర్షిణి కర్ణ వేదన మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కోట రవి గౌడ్, బానోతు రాజకుమార్ (ఢిల్లీ రాజు), ముత్యాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు భూమి పూజ

### గాదంపల్లి, కిషన్ రావు పల్లి లలో 24 లక్షల వ్యయంతో నిర్మాణం



మల్హర్ రావు, మే 14, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల గాదంపల్లి, కిషన్ రావు పల్లి గ్రామాలలో 24 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన రెండు అంగన్వాడీ కేంద్రాలకు గ్రామ సర్పంచ్ బండారి నరసింహం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒక్కో సెంటర్ కు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 8లక్షలు, 15 ఫైనాన్స్ ద్వారా రెండు లక్షలు, ఐసిడిఎస్ ద్వారా రెండు లక్షల రూపాయలు మొత్తం 12 లక్షల చొప్పున రెండు సెంటర్లకు 24 లక్షలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణంతో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ల రవీందర్, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు, వార్డు సభ్యులు తాటికొండ కేశవాచారి, రేగటి దేవరాజ్, పోలం రామ , కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మందల రాహుల్ , పంచాయతీ సెక్రటరీ సతీష పాల్గొన్నారు.

## మోహనరావుపేట రైతు వేదికలో రైతులకు అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని కోరుట్ల మండలం మోహనరావుపేట గ్రామం రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. సౌజన్య మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేపట్టాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, యూరియా వాడకాన్ని తగ్గించడం, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించడం, మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాలు పండించడంపైన అవగాహన కల్పించారు. వరిలో పంట అవశేషాలను తగులబెట్టకుండా కలియదున్నాలని ఏఈవో ఫమీనా యాస్మిన్ సూచించారు. అభ్యుదయ రైతులు ఎ.వేణు, బి.సతీష్ మాట్లాడుతూ రైతుల పంటల ఉత్పత్తి, మార్కెటింగ్ సమస్యలు వివరించారు.

## ఆటో ప్రయాణికులను బెదిరించి డబ్బులు దోచుకున్న ఆరుగురి ముఠా అరెస్ట్

గీసుగొండ మే 14 ప్రభాతవార్త.




ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను బెదిరించి డబ్బులు లాక్కొంటున్న ఆరుగురు సభ్యుల ముఠాను గీసుగొండ పోలీసులు గురువారం ఉదయం అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన ఒక ఆటో, నగదు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితుల వివరాలు :.. 1. మార్త సాయి కుమార్ తండ్రి సాంబయ్య, ఆటో డ్రైవర్, . ఇతను గతములో 7 నేరాలలో ముద్దాయిగా ఉన్నాడు . ఇతని పై నర్సంపేట పోలీస్ స్టేషన్లో రౌడీ షీట్ నమోదు అయినది.2. పెరుమాండ్ల బాలాజీ తండ్రి రమేష్ కూలీ, గతములో ఇతను ఒక రాబరీ కేసులో ముద్దాయిగా ఉన్నాడు 3. మేకల ప్రేమంత్ కుమార్ తండ్రి రమేష్, మాల, హౌస్ కీపింగ్ గతములో ఇతను రెండు దొంగతనము కేసులలో ముద్దాయిగా ఉన్నాడు.4. పిట్టల సందీప్ కూలీ, 5. నీలం అఖిల్ తండ్రి సాంబయ్య, కులం: రజక, డ్రైవర్, 6. కొలుగూరి వికాస్ తండ్రి బాబు, మాదిగ, నిందితుల నుండి సీజ్ చేసిన వివరాలు:1)TS-26-TA-2508(బజాజ్ ప్యాసింజర్ ఆటో)2)5 మొబైలు ఫోన్ లు 3)15,000/ నగదుఈ నెల తేదీ:03052026 రోజున ఈ నేరం పోలీస్ స్టేషన్ లో నమోదు కాగా గౌరవ వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు,గౌరవ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ఏ.సి.పి మమునూరు ఎన్.వెంకటేష్ పర్యవేక్షణలో గీసుగొండ పోలీస్ లు మూడు బృందాలుగా ఏర్పడి ఈ కేసును చేదించడం జరిగింది.ఈ కేసులోని నిందితులందరూ పోలీసులకు పాత పరిచయస్తులే.ఈ రోజు తేదీ :14052026 న ఉదయం 11:00 ఊకల్ హవేలి క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఇదే మార్గంలో ఆటోలో వస్తున్న నిందితులు పోలీసులను గమనించి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వెంటాడి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణలో నిందితులు తాము చేసిన నేరాన్ని అంగీకరించారు.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ,ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ గీసుగొండ సి.ఐ డి.విశ్వేశ్వర్,ఎస్.ఐ లు కె. కుమార్ ,జి. అనిల్ కుమార్ గార్లను, కానిస్టేబుల్స్ లను అభినందించారు.

## జోగన్ పల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం లో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకొని గురువారం రోజున ఇంద్రాల నితీష అశోక్ లు నూతన గృహన్ని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.రాజా గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ప్రారంభించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.. అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కి లబ్ధిదారులు ఇంద్రాల నితిష అశోక్ లకు నూతన వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. జువ్వాడి కృష్ణారావు కి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సాలువతో సన్మానించి, మాకు ఇంటి మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీకి, జువ్వాడి కుటుంబానికి రుణపడి ఉంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్య, జోగన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గీతా రాణి , కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, జోగన్ పల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వేల్పుల అంబేద్కర్,వార్డు సభ్యులు ఏలేటి గోపాల్ రెడ్డి , సైదు గంగాధర్, పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలం కల్వకోటలో జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు గురువారం గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్ విద్యార్థులను,వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు ప్రభుత్వ పాఠశాలలో 100!! రిజల్ట్ తీసుకురావాలని, అత్యధిక మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి ప్రవేటు దీటుగా స్కూల్ యూనిఫామ్, నోట్ బుక్స్, మార్నింగ్ స్నాక్స్ వంటి సదుపాయాలు కల్పిస్తుందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన పిల్లలకు ముందు భవిష్యత్తులో గూడా మార్కులు తీసుకురావాలని, ఊరి పేరును మొదటి స్థానంలో ఉంచాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నరేష్ న్యాయవాది, సుధాకర్, వార్డు సెంబర్లు నవీన్, సుమేరా, అనీష్, మోసిన్, పంచాయతీ కార్యదర్శి ఇళయచంద్ర, హై స్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్యాస్ స్టవ్ వెలిగిస్తూ వృద్ధురాలి నిప్పులు చికిత్స పొందుతూ మృతి

భీమారం, ప్రభాతవార్త:

టీ తయారు చేసుకుందామనుకున్న ఆ వృద్ధురాలి ఆశ చివరకు ఆమె ప్రాణాలనే బలితీసుకుంది. గ్యాస్ వెలిగించే క్రమంలో జరిగిన ప్రమాదం ఒక కుటుంబాన్ని విషాదంలో నెలకొంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం భీమారం మండలంలోని దేశాయిపేట గ్రామానికి చెందిన ఎగుర్ల లక్ష్మీ మ్రదేవి (82) ఈనెల 12వ తేదీన ఉదయం టీ పెట్టుకోవడానికి స్టవ్ వెలిగించింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ఆమె చీర కొంగుకు మంటలు అంటుకున్నాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో లక్ష్మీ మ్రదేవి తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ నిన్న సాయంత్రం ఆమె మృతి చెందింది. మృతురాలి చిన్న కుమారుడు మల్లయ్య ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్లు వివరించారు.

## అబాకాస్ వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కట్లకుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో అబాకాస్ వేసవి శిక్షణ తరగతులు గురువారంప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోకల సుమలత మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు గణితం లో వేగం, ఖచ్చితత్వం పెంచడానికి అబాకాస్ ఉపయోగ పడుతుందన్నారు. పాఠశాలలో గత విద్యా సంవత్సరం 202526 లో పాఠశాలకు 90!! కంటే ఎక్కువ హాజరు ఐన ముగ్గురు విద్యార్థులు కుంబాల మోన్య, బుయ్య నిత్య శ్రీ, మారంపెల్లి అభిత శ్రీ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్ట్ విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు. విద్యార్థుల మెగా పీటీమ్ లో భాగంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గద్దం జలెందర్ రెడ్డి, వార్డు మెంబర్ ఎడమల రాజేందర్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ నూతిపెల్లి శంకర్, ఎపీసీ చైర్మన్ నూతిపెల్లి లత, గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆదిరెడ్డి ,మారంపెల్లి నర్సయ్య,పాఠశాల




ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ బాడీ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :

తెలంగాణ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ బాడీ సమావేశం హైదరాబాదు లోని డీహెచ్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫార్మసీ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఫార్మసీ అధికారుల సర్వీస్ సమస్యలు, పదోన్నతులు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చించి పరిష్కారానికి కమిటీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. పని ఒత్తిడి చాలా ఉండుటవలన, ప్రతి ఇనిస్టిట్యూట్లో అదనపు ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్ సాంక్షన్ చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్, అసోసియేట్ ప్రెసిడెంట్ శరత్, కార్యదర్శి సురేష్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విస్తృత ప్రచారం

**మాదన్నపేట, గూడూరు గ్రామాల్లో అవగాహన సదస్సులు**



**కమలాపూర్: ప్రభాతవార్త.**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండలంలోని మాదన్నపేట, గూడూరు గ్రామాల్లో గురువారం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం, నాణ్యమైన విద్యపై తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రచారం చేపట్టారు. మాదన్నపేటలో ఉపాధి కూలీలతో సమావేశం మాదన్నపేట గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ సర్పంచ్ కత్తి రమేష్ ఆధ్వర్యంలో వినూత్నంగా ముందుకు సాగింది. పంచాయతీ కార్యదర్శి నగేష్, గ్రామ పెద్దలతో కలిసి 100 రోజుల ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి అక్కడి కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ కత్తి రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యాబోధన జరుగుతోందని తెలిపారు. ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా గతేడాది పదో తరగతిలో 100 ఉత్తీర్ణత సాధించామని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు గుణాత్మక విద్య అందించేందుకు తాము అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. గూడూరు జడ్పీహెచ్ఎస్‌లో తల్లిదండ్రుల సమావేశం అదేవిధంగా గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసింది. బడిబాట కార్యక్రమంలో భాగంగా జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. గూడూరు హైస్కూల్‌లో కూడా గత విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం వాణి తెలిపారు. ప్రత్యేక శిక్షణ, నాణ్యమైన బోధనతో ఈ ఫలితం సాధ్యమైందని వివరించారు. తల్లిదండ్రుల సమావేశం అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్చడం ద్వారా కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధన, డిజిటల్ తరగతులు, ప్రత్యేక కోచింగ్ వంటి సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై అపోహలు వీడి, పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడులను ఆశ్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా మండల వ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని అధికారులు తెలిపారు

# పడకేసిన పాలన, వివాదాలతో కాలయాపన.

**ప్రస్తుతం దమ్మ పేట పంచాయతీ తీరు**

**అసహనం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**ఎమ్మెల్యే చొరవ కరువు**

***దమ్మపేట రూరల్ మే 14 ప్రభాతవార్త :***

దమ్మపేట గ్రామ మేజర్ పంచాయితీ పాలనపై ప్రజలు పెదవి విరుస్తున్నారు.గత ఏడాది పంచాయతీ ఎన్నికల అనంతరం నూతన పంచాయతీ పాలకవర్గం ఏర్పడటంతో అభివృద్ధి పనులు జోరు అందుకుంటాయనుకున్న ప్రజల ఆశలను గల్లంతు చేస్తూ నూతన పాలకవర్గం ఏర్పడినాటి నుండి నిత్యం ఏదొక రగడ అంతర్గతంగా రగులుతూనే ఉంది.పాలకవర్గం పరిపాలన పూర్తిగా పక్కనపెట్టి ఒకరిపైఒకరు నిందలు మోపుకోవటం,నిత్యం వివాదాలతో కాలయాపన చేస్తున్నారే తప్ప ఓట్లు వేసి ఎన్నుకొన్న ప్రజల బాగోగుల సంగతి మరిచారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాలకవర్గం ఏర్పడి దాదాపు ఐదునెలలు గడుస్తున్న పంచాయతీలో చెప్పుకోదగ్గ ఒక పని కూడా చేసిన దాఖలాలు కనిపించటం లేదు.ఓ వైపు ఎండలు ముదిరి రహదారులు నిప్పులు కక్కుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.రానున్న వర్షాకాలానికి తగ్గట్టు ముందస్తు పనులు ప్రణాళికలు ఏమీ లేకుండా రోజువారి పారిశుధ్య పనులతో కాలం వెళ్లదీస్తున్నారు.

**గతంలోనే గాడితప్పిన పంచాయితీ**

తాజాగా పంచాయతీ కార్యాలయంలో దొంగతనం జరిగి రికార్డులు పోయినప్పటికీ మీడియాతోపాటు కొందరు రాజకీయ నాయకుల మధ్య ఆసక్తికర చర్చ నడిచిందే తప్ప ప్రజలు పెద్దగా ఈ విషయంపై ఆసక్తి కనబరచలేదు దీనికి ప్రధాన కారణం గత 10ఏళ్లుగా ఈ పంచాయతీ కార్యాలయం వేదికగా నడుస్తున్న అవినీతి తతంగమే కారణమన్నది స్పష్టం.గత పదేళ్లుగా ఈ కార్యాలయంలో పాలించే నాయకుల మొహాలు మారాయేతప్ప పాలన అంతా ఒకేతీరున చేస్తున్నారని, ఎవరు అధికారం చేపట్టిన పంచాయతీ సొమ్మును దోచుకోవడానికే తప్ప ప్రజలకు మంచిచేయాలనే ఉద్దేశ్యం ఎవరికి లేదన్నది స్థానిక ప్రజల అభిప్రాయంగా మారింది.గత పాలకవర్గ హాయంలోనూ ఇదే తంతు అప్పటి సర్పంచ్ ను కీలుబొమ్మగా మార్చి పంచాయతీ నిధుల పెద్దఎత్తున దోచుకున్నారని ఆరోపణలు ఈ పంచాయతీపై ఉన్న విషయం తెలిసిందే.

**అయిదుగురు కాదు ఏడుగురు.**

గత పంచాయతీ ఎన్నికల్లో దమ్మపేట పంచాయతీలోని 14వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ నుండి 6 గురు సభ్యులు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో జనసేన 1, సిపిఐ 1 , సిపిఐ ఎంఎల్ 1 గెలిచాయి.బిఆర్ఎస్ పార్టీ నుంచి ఐదుగురు సభ్యులు ఎన్నిక కాగా జనసేన,సిపిఐ, సిపిఐ ఎంఎల్ పార్టీల కూటమిగా ఉప సర్పంచ్ పదవిని దక్కించుకోగా, ఐదుగురు సభ్యులతో బిఆర్ఎస్ పార్టీ రెండో స్థానానికి పరిమితమైంది అయితే ఇటీవల పంచాయతీలో చోటు చేసుకున్న పరిణామాలు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ సభ్యులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరు, సిపిఐ పార్టీ నుండి మరొకసభ్యుడు బిఆర్ఎస్ పార్టీ కు మద్దతు పలుకుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యుల బలం అనధికారికంగా ఏడుకు చేరుకుంది.కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో వార్డు సభ్యుడు సైతం తనకు అనుకూల నిర్ణయం వచ్చేవరకు వేచిచూసే దోరణిలో పార్టీలో కొనసాగుతూ అటూఇటూ ఊగిసలాడుతున్నట్టు సమాచారం.

**ఎమ్మెల్యే కు ప్రజల బాధ పట్టదా..!**

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సొంత మండల కేంద్రంలో పంచాయతీలో ఇంత వివాదం నడుస్తున్న స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పట్టిపట్టనట్టు వ్యవహరించటం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో భోజనం నాణ్యత విషయంలో వంటపాత్రలపై ప్లేట్లను గిరాటుకొడుతూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీలో ఇంతటి రభస నడుస్తూన్న,పంచాయితీ సొమ్ము పక్కదారి పడుతుందని ఆరోపణలు వస్తున్నా,పాలన పక్కన పెట్టీ పాలకవర్గం ఘర్షణలకు దిగుతున్న ,నేరుగా పంచాయతీ కార్యాలయంలో దొంగతనం జరిగి రికార్డులు పోయినప్పటికీ ఎమ్మెల్యే నుండి ఎలాంటి స్పందన లేకపోవటం స్థానికులను మరింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ఇప్పటికైనా ఎమ్మెల్యే కలుగజేసుకొని పాలకవర్గ సభ్యుల మధ్య వివాదాలను సద్దుమణిచి ప్రజలకు మేలైన పాలనా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.




# మొక్కరైతులకు అండగా జిల్లా యంత్రాంగం...

<u>*ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*</u>

మక్క రైతులకు అండగా నిలిచిన జిల్లా యంత్రాంగంజిల్లాలో మక్కల కొనుగోలు ప్రక్రియకు ఇటీవలి కాలంలో గణనీయమైన వేగం లభించింది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో రైతులు ఎదుర్కొన్న మార్కెటింగ్ సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు అమలు కావడం ద్వారా, మక్క రైతుల్లో నమ్మకం పెరిగింది.యాసంగి సీజన్‌లో జిల్లాలో 49,528 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరగగా, సుమారు 1.31 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేయబడింది. ఈ భారీ ఉత్పత్తికి మార్కెటింగ్ ఇబ్బందులు తలెత్తిన నేపథ్యంలో, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అనుగుణంగా కొనుగోళ్లు జరగేలా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అధికారులను సమన్వయం చేస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. మొత్తం 45 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 21,641 మెట్రిక్ టన్నుల మక్కలను కొనుగోలు చేయడం జరిగింది. రైతుల సౌకర్యార్థం జిల్లాలో 12 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, తాగునీరు, తార్పాలిన్లు, కాంటా యంత్రాలు, నిల్వ సదుపాయాలు వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించారు. రైతులకు విక్రయాలపై అవగాహన కల్పిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.నిల్వ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లింది. జిల్లాలో ఉన్న గోదాముల సామర్థ్యం 30,150 మెట్రిక్ టన్నులు కాగా, ప్రస్తుతం 13,238 మెట్రిక్




టన్నులు వినియోగంలో ఉన్నాయి. అదనంగా అవసరమైన నిల్వ కోసం ఇతర జిల్లాల్లో 7,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను కలెక్టర్, ఎమ్మెల్యే వినియోగంలోకి తెచ్చారు. అలాగే జిల్లాలో రెండు జిన్నింగ్ మిల్లులను కూడా నిల్వ కేంద్రాలుగా వినియోగించడం ద్వారా నిల్వ లోటును అధిగమిస్తున్నారు.హమాలీల కొరత కొనుగోళ్ల వేగంపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ప్రభుత్వం కూలి రేటును బ్యాగ్‌కు రూ. 6.50 నుండి రూ. 8.50కు పెంచి కార్మికులను ప్రోత్సహించింది. ప్రస్తుతం రోజుకు 600-800 మెట్రిక్ టన్నుల వరకు అన్‌లోడింగ్ జరుగుతుండడం, కొనుగోళ్ల వేగాన్ని పెంచుతోంది. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటూ, పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా పర్యవేక్షిస్తున్నారు. అధికారులకు తగిన సూచనలు ఇస్తూ, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సమగ్ర చర్యల ఫలితంగా జిల్లాలో మక్కల కొనుగోలు ప్రక్రియ వేగవంతమై, రైతులకు ఆర్థిక భరోసా కలిగింది. ప్రభుత్వ మద్దతుతో రైతులు తమ పంటను నష్టపోకుండా విక్రయించుకునే పరిస్థితులు మెరుగుపడటం పట్ల కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతున్నది.

# ఆంధ్రా నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

<u>*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*</u>

ఇసుక అక్రమ రవాణాపై ఉన్నతాధికారుల ఆదేశాలతో బుధవారం ఖానాపురం హవేలీ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సర్కిల్ నందు వాహనాలు తనిఖీ చేయుచుండగా గుండెబోయిన జంగయ్య, 49 సం, యాదవ్, చెన్నుగూడెం, నర్సింగ్ బట్ల గ్రామం, నల్గొండ జిల్లా అను వ్యక్తి ని పట్టుకొని విచారించగ తనకు చెందిన లారీలలో డ్రైవర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొయ్యలగూడెం ప్రాంతం నుండి ఎలాంటి చెల్లుబాటు అయ్యే రవాణా అనుమతులు, లేకుండా అక్రమంగా ఇసుకను లోడ్ చేసి తెలంగాణ రాష్ట్రానికి తరలిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మోసపూరితంగా ఖమ్మం ప్రాంతంలోని ఇసుక వ్యాపారులకు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహిస్తున్నాడని, గతంలో కూడా ఇటువంటి ఇసుక అక్రమ రవాణా నేరము ల కు పాలుపడగ ఖమ్మం, నల్గొండ జిల్లా లో కేసులు నమోదు చేసినారు. అయినప్పటకి అతని ప్రవర్తన లో మార్పు రాలేదు మరలా అదే విదమైన ఇసుక అక్రమ రవాణా నేరము కు పాల్పడగా ఈ రోజు ఖానాపురం హవేలి పోలీస్ వారు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినారు.